



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 209 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 5 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE : 209 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 5 APRIL 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## పోలవరంపై కేంద్రంతో రాజీపడ్డ చంద్రబాబు

- పోలవరం ఎత్తు 41.15 మీటర్లకే పరిమితం
- ఈ మేరకు జలశక్తిశాఖ వార్షిక నివేదికలో స్పష్టం చేసింది
- దీనిపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నోరుమెదపడటం లేదు
- లోకేష్‌ను భవిష్యత్ సీఎంను చేయడానికి కేంద్రం ముందు సాగిలపడ్డ చంద్రబాబు
- మండిపడ్డ మాజీ మంత్రి అంబటి రాంబాబు
- చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్‌లో షర్మిలమ్మ పావు
- ఎప్పుడు కష్టాల్లో ఉన్న చంద్రబాబుకు కాపాడేందుకు షర్మిలమ్మ యత్నం
- కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కాకుండా.. వైయస్ జగన్ పై కక్షసాధింపు లక్ష్యం
- షర్మిలమ్మ నైతికత ప్రశ్నార్థకం
- గుంటూరు క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి అంబటి రాంబాబు




**పెన్ పవర్ డెస్క్:**లోకేష్‌ను భవిష్యత్ సీఎంగా చేసుకునేం దుకు బీజేపీ అండకోసం పోలవరం ఎత్తుపై కేంద్రంతో చంద్రబాబు రాజీపడ్డారని మాజీ మంత్రి, గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు అంబటి రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా కేంద్ర జలశక్తిశాఖ విడుదల చేసిన వార్షిక నివేదికలో పోలవరం ఎత్తును 41.15 మీటర్లకే పరిమితం చేస్తున్నామని స్పష్టం చేసినా సీఎం చంద్రబాబు నోరు మెదపడం లేదని అన్నారు. రాష్ట్ర జీవనాడి పోలవరంను తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం చంద్రబాబు తాకట్టు పెడుతున్నారని మండిప డ్డారు. ఇంకా ఆయనేమన్నారంటే...ఎన్డీఏ కూటమి వల్ల రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతోంది. చంద్రబాబు విభజిత ఏపీకి సీఎం అయిన తరువాత విభజన చట్టంలో ప్రత్యేక హోదా ఇస్తామని చెబితే దానికి బదులుగా ప్రత్యేక ప్యాకేజీ అడగటం వల్ల రాష్ట్రం నష్టపోయింది. ప్రత్యేక హోదాను మంటగలిపిన వ్యక్తి చంద్రబాబు. అంతకన్నా మరో ప్రమాదకరమైన నిర్ణయాన్ని చంద్రబాబు తీసుకున్నారు. పోలవరం ప్రాజెక్ట్‌ను సర్వ నాశనం చేసే విధంగా చంద్రబాబు వ్యవహరిస్తున్నారు. పోలవరంకు రెండు లెవల్స్ ఉన్నాయి. మొదటి లెవల్ 41.15 మీటర్లు కాగా, రెండో లెవల్ 45.72 మీటర్లు. ఈ రెండో లెవల్ వరకు రిజర్వాయర్‌లో నీటిని నిలపగలిగితేనే పూర్తిస్థాయి

వివరాలు 2లో..

## ఈ-కేవైసీ నమోదు కాలేదని ధాన్యం కొనుగోళ్లు ఆపేది లేదు



**పెన్ పవర్ డెస్క్:**ధాన్యం కొనుగోళ్లలో ఎక్కడా దళారులకు చోటు లేదని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. తిరుపతి వెంకటగిరి మండలం యాతలూరులో రైతులతో మంత్రి ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "తీసుకున్న ధాన్యానికి 24 గంటల్లోనే నగదు చెల్లిస్తున్నాం. రైతుల నుంచి 36లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. వారి ఖాతాల్లో రూ.8,300 కోట్లు జమ చేశాం. తిరుపతి జిల్లాల్లోనే 74వేల టన్నులు సేకరించాం. ఖరీఫ్‌లోనూ మరో 56 వేల టన్నులు కొనుగోలు చేస్తాం. ఈ-కేవైసీ నమోదు కాలేదని ధాన్యం కొనుగోళ్లు ఆపేది లేదు"అని అన్నారు.

## రాజ్యాంగ విరుద్ధ వక్ఫ్ బిల్లుకు చంద్రబాబు మద్దతిచ్చారు



- మొత్తం ముస్లిం సమాజం దీనిపై రగిలిపోతోంది
- దీని నుంచి దృష్టి మళ్ళించేందుకు చంద్రబాబు తాజా డైవర్షన్ పాలిటిక్స్
- మాజీ మంత్రి మేరుగు నాగార్జున ఆగ్రహం
- వక్ఫ్ బిల్లుపై రాజ్యసభలో వైయస్ఆర్‌సీపీ విప్ జారీ చేయలేదంటూ తప్పుడు ప్రచారం
- పచ్చమూకతో సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున విష ప్రచారం
- పార్లమెంట్‌లో వైయస్ఆర్‌సీపీ ఆ బిల్లును ఎలా వ్యతిరేకించిందో దేశం మొత్తం చూసింది
- తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన వైయస్ఆర్‌సీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి మేరుగు నాగార్జున

**పెన్ పవర్ డెస్క్:** వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతివ్వడం పై ముస్లిం సమాజం ఆగ్రహంగా ఉందని గ్రహించిన చంద్రబాబు దాని నుంచి దృష్టి మళ్ళించేందుకు తాజాగా డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారని మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మేరుగు నాగార్జున మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ

వివరాలు 2లో..

## నూతన మైనింగ్ పాలసీతో సమస్యల పరిష్కారం



**పెన్ పవర్ డెస్క్:** ఏపీలో మైనింగ్ రంగంలో ఆదాయం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మైనింగ్‌లో సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలన్నారు. నూతన పాలసీతో మైనింగ్ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ప్రకాశం జిల్లా గొల్లాపల్లిలో బిల్డింగ్ మెటీరియల్ సెజ్‌లో రవీంద్ర పర్యటించారు. గ్రానైట్ కటింగ్, క్వార్ట్జ్ నుంచి భవన సామగ్రి తయారీ యూనిట్లను పరిశీలించారు. ప్రకాశం జిల్లాలో 1,500కి పైగా మైనింగ్ సంస్థలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఒంగోలు సెజ్‌లో వందకుపైగా

వివరాలు 2లో..

## కాంగ్రెస్ నేతకు గుండెపోటు.. సీపీఆర్ చేసి కాపాడిన ఎమ్మెల్యే

- భద్రాచలంలో గుండెపోటుతో ఆపస్మారక స్థితిలోకి వెళ్లిన కాంగ్రెస్ నేత
- ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సీపీఆర్ చేయడంతో తప్పిన ప్రాణాపాయం
- మంత్రి తుమ్మల నాగేశ్వరావు పర్యటన సందర్భంగా భద్రాచలానికి కాంగ్రెస్ నేతలు

వివరాలు 2లో..



## ఏపీలో 38 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల ప్రకటన

**పెన్ పవర్ డెస్క్:** సీఎం చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరోసారి సంచలన నిర్ణయం తీసుకున్నారు. టీడీపీ , జనసేన , బీజేపీ( కోసం కష్టపడి పని చేసి పదవులు కోసం ఆశలు పెట్టుకున్నవారికి గుడ్ న్యూస్ తెలిపారు. గత ఎన్నికల్లో సీట్లు రాకపోయినా ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపు కోసం చాలా మంది కీలక నేతలు తీవ్రంగా కృషి

వివరాలు 2లో..




## సచివాలయంలో అగ్ని ప్రమాదం... ప్రమాదస్థలాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు

- సచివాలయంలోని రెండో బ్లాక్‌లో అగ్ని ప్రమాదం
- బ్యాటరీలు ఉంచే ప్రాంతంలో చెలరేగిన మంటలు
- ప్రమాదంపై అధికారులను అడిగి తెలుసుకున్న సీఎం




**పెన్ పవర్ డెస్క్:**ఏపీ సచివాలయంలోని రెండో బ్లాక్‌లో శుక్రవారం ఉదయం అగ్నిప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రెండో బ్లాక్‌లో బ్యాటరీలు ఉంచే ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ప్రమాదస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. అయితే, ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని సీఎం చంద్రబాబు నాయుడు పరిశీలించారు. అగ్ని ప్రమాదం ఎలా జరిగిందనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాదానికి గల కారణాలను ముఖ్యమంత్రికి సీఎస్ విజయానంద్, డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా, జీఏడీ సెక్రటరీ ముఖేశ్ కుమార్

వివరాలు 2లో..

### ఎమ్మెల్సీగా నాగబాబు తొలి అధికారిక కార్యక్రమం... పోటాపోటీగా నినాదాలు చేసిన టీడీపీ, జనసేన కార్యకర్తలు

- గొల్లప్రోలులో అన్న క్యాంటీన్ ప్రారంభించిన నాగబాబు
- ఫ్లెక్సీలో టీడీపీ నేత వర్మ ఫొటో లేకపోవడంతో టీడీపీ శ్రేణుల రచ్చ
- జై వర్మ, వర్మ నాయకత్వం వర్థిల్లాలి అని నినాదాలు

**పెన్ పవర్ డెస్క్:**జనసేన ఎమ్మెల్సీ నాగబా బు తన తొలి అధికారిక కార్యక్రమంలో పాల్గొన్నా రు. పిఠాపు రం నియోజక వర్గంలోని గొల్లప్రోలు మండలంలో ఈరోజు ఆయన పర్యటించారు.

వివరాలు 2లో..



## ఏపీ హైకోర్టులో టీటీడీకి రిలీఫ్

- తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో ప్రధాన అర్చకుడిగా ఉన్న శ్రీనివాస దీక్షితులు
- తనను తిరుమల శ్రీవారి ఆలయం ప్రధాన అర్చకుడిగా బదిలీ చేయాలంటూ హైకోర్టులో పిటిషన్
- టీటీడీ పాలనాపరమైన అంశాల్లో జోక్యం చేసుకోలేమన్న హైకోర్టు



వివరాలు 2లో..

## ఫైర్ సేఫ్టీ అలారం ఎందుకు పని చేయలేదో దర్యాప్తు చేస్తున్నాం

- ఏపీ సచివాలయంలో అగ్నిప్రమాదం
- అగ్నిప్రమాదంపై శాఖాపరమైన విచారణ జరుగుతుందన్న అనిత
- అన్ని కోణాల్లో విచారణ జరుగుతుందన్న హోం మంత్రి



**పెన్ పవర్ డెస్క్:**ఏపీ సచివాలయంలోని 2వ బ్లాక్‌లో ఈ ఉదయం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఘటన జరిగిన ప్రదేశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు చీఫ్ సెక్రటరీ విజయానంద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, హోం మంత్రి అనిత, జీఏడీ పొలిటికల్ సెక్రటరీ ముఖేశ్ కుమార్ మీనా ఉన్నారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ...

వివరాలు 2లో..

## చైనా కూడా తగ్గేదే లేదు: అమెరికాపై 34-శాతం సుంకాలు



**పెన్ పవర్ డెస్క్:** అమెరికా మొదలుపెట్టిన వాణిజ్య యుద్ధంలో తాము ఏమాత్రం తగ్గేదే లేదని చైనా బలమైన సంకేతాలు పంపింది. తాజాగా వాషింగ్టన్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 34శాతం టారిఫ్‌లను విధిస్తున్నట్లు ప్రకటించింది. అమెరికా నుంచి దిగుమతి అయ్యే అన్ని రకాల వస్తువులపై ఇది వర్తిస్తుందని ది స్టేట్ కౌన్సిల్ ఆఫ్ టారిఫ్ కమిషన్ వెల్లడించింది. ఏప్రిల్ 10వ తేదీ ఇది అమల్లోకి రానున్నట్లు చెప్పింది. వాషింగ్టన్ చర్యలు అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలకు విరుద్ధమని ఆరోపించింది. ఏకపక్షంగా ఆర్థిక బెదిరింపులకు పాల్పడుతోందని వెల్లడించింది."చైనాలోని టారిఫ్ చట్టం, కస్టమ్స్ చట్టం, విదేశీ వ్యాపార చట్టం, అంతర్జాతీయ వాణిజ్య నిబంధనల ప్రకారం స్టేట్ కౌన్సిల్ ఆమోదంతో అమెరికా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై ఏప్రిల్ 10 మొదలు అదనపు సుంకాలు విధిస్తున్నాం" అని ది స్టేట్ కౌన్సిల్ ఆఫ్ టారిఫ్ కమిషన్ వెల్లడించింది. ఈ కొత్త నిర్ణయంతో ప్రస్తుతం అమెరికా

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# వక్ఫ్ సవరణలకు మోక్షం

వివాదాస్పద వక్ఫ్ బిల్లుకు పార్లమెంట్ లో ఆమోదం లభించింది. సుదీర్ఘ చర్చలు, వాదనల తర్వాత కేంద్రం ప్రవేశపెట్టిన ఈ బిల్లున బుధవారం దిగువసభ ఆమోదించగా ఎగువ సభ గురువారం ఆమోదించింది. బిల్లుకు అనుకూలంగా 128 మంది, వ్యతిరేకంగా 95 మంది సభ్యులు ఓటేశారు. ప్రతిపక్షాలు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయాయి. రాజ్యసభలో ఈ బిల్లును కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశ పెట్టి చర్చ ప్రారంభించారు. కొందరు విపక్ష ఎంపీలు బిల్లుకు నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి సభకు వచ్చారు. అయితే.. వక్ఫ్ చట్ట సవరణ బిల్లు ముస్లింలకు వ్యతిరేకం కాదని, ఏ ఒక్కరి మత విశ్వాసాలను దెబ్బతీసేలా నిబందనలు ఈ బిల్లులో లేవని కేంద్ర మంత్రి చెప్పారు.సంక్లిష్టతలను తొలగించి, పారదర్శకత తీసుకురావడమే ప్రభుత్వం ఉద్దేశ్యమని అన్నారు. దీంతో పాటు.. వక్ఫ్ ఆస్తులకు సాంకేతికతను ప్రవేశపెట్టి.. బోర్డు పనితీరు మెరుగుపరుస్తామని చెప్పారు. అసలు ఈ బిల్లుకు, మతానికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు కిరణ్ రిజూజు. 2004లో 4.9 లక్షలుగా ఉన్న వక్ఫ్ ఆస్తులు ఇప్పుడు 8.72 లక్షలకు పెరిగాయని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వాలు నెరవేర్చని లక్ష్యాలను తాము నెరవేర్చడానికే ఈ బిల్లు తీసుకొచ్చామన్నారాయన. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ కూర్పుపై వ్యక్తమవుతున్న అనుమానాలకు కూడా ఆయన సమాధానం ఇచ్చారు. ముస్లిమేతరులు ఎక్కువమంది ఉంటారనే భయం అవసరం లేదని చెప్పారు.వక్ఫ్ చట్ట సవరణ బిల్లు రాజ్యాంగానికి వ్యతిరేకమని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. ముస్లింలను లక్ష్యంగా చేసుకొని సమాజంలో మతపరమైన ఉద్రిక్తతలు రెచ్చగొట్టడానికి బీజేపీ ఈ బిల్లు తెచ్చిందని ఆరోపించింది. జేపీసీలో ప్రతిపక్షాలు చేసిన ఏ ఒక్క సిఫార్సును ఈ బిల్లులో ఎందుకు పెట్టలేదని నిలదీసింది కాంగ్రెస్ పార్టీ. ముస్లింలను ద్వితీయశ్రేణి పౌరులుగా మార్చడమే ఈ బిల్లు ఉద్దేశ్యమని ఆరోపించింది. వక్ఫ్ బిల్లు ద్వారా ముస్లింలను విభజించడానికి ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ ఆరోపించింది. దేశంలో నెలకొన్న మతసామరస్యాన్ని దెబ్బతీయవద్దని మల్లిఖార్జున్ ఖర్గే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బిల్లును ఉపసంహరించుకోవాలని కోరారు.వక్ఫ్ బిల్లుపై బుధవారం లోక్‌సభలో 14 గంటలకు పైగా చర్చ జరిగింది. ఆ తర్వాత అక్కడ కూడా ఆమోదం పొందింది. దీంతో పార్లమెంటు ఉభయ సభలు ఈ బిల్లును ఆమోదించినట్టు అయింది. రాష్ట్రపతి సంతకం కోసం ఈ బిల్లులను ప్రభుత్వం పంపించనుంది.వక్ఫ్ సవరణ బిల్లుపై రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. ముస్లింలను అణగదొక్కడం, వారి వ్యక్తిగత చట్టాలు, ఆస్తి హక్కులను ఆక్రమించుకోవడమే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోందని ఆరోపించారు. ఈ బిల్లు ముస్లింల హక్కులను కాలరాయడానికి వినియోగిస్తున్న ఆయుధంలా ఉందని మండిపడ్డారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ, దాని మిత్రపక్షాలు రాజ్యాంగంపై దాడి చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే.. ఇప్పుడు ముస్లింలపై జరుగుతున్న దాడి భవిష్యత్‌లో ఇతర వర్గాలపై కూడా జరగొచ్చని అన్నారాయన. వక్ఫ్ ట్రిబ్యునళ్ల నుండి ముస్లిం చట్టంలో నిపుణుడిని తొలగించడం వల్ల వక్ఫ్ సంబంధిత వివాదాల పరిష్కారంపై ప్రభావం పడవచ్చనే ఆందోళన కూడా ఉంది. అలాగే, ఈ బిల్లు కనీసం ఐదు సంవత్సరాలు ఇస్లాంను ఆచరించే వ్యక్తులకు మాత్రమే వక్ఫ్ ఇచ్చేవిధంగా పరిమితం చేస్తుంది. అలాంటి నిబంధన ఎందుకనేది మాత్రం అస్పష్టంగా ఉంది. ఈ విధానం వల్ల ఐదు సంవత్సరాల కంటే తక్కువ కాలం ఇస్లాంను ఆచరించే వ్యక్తులకు.. ఐదు సంవత్సరాల కంటే ఎక్కువ కాలం ఉన్న వారికి మధ్య వ్యత్యాసాన్ని సృష్టిస్తుందని కొందరు అంటున్నారు.ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 చెప్పే సమానత్వ హక్కును ఉల్లంఘించే అవకాశం వక్ఫ్ బోర్డ్ వద్ద మొత్తం 8.7 లక్షల స్థిర, చరాస్తులు ఉన్నాయి. వీటిలో 9.4 లక్షల ఎకరాల భూమి ఉంది. దీని మొత్తం విలువ రూ.1.2 లక్షల కోట్లు. అంత భారీ ఆస్తులున్న వక్ఫ్ బోర్డ్ విషయంలో ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుంది. వక్ఫ్ చట్టానికి సవరణ తీసుకొస్తోంది. ఈ సవరణ విషయంలో ఇప్పుడు వివాదం నెలకొంది. సవరణ బిల్లు పార్లమెంట్ లో పాసయితే వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు వస్తాయి.ప్రస్తుతం అమలులో ఉన్న వక్ఫ్ చట్టాన్ని 1995లో రూపొందించారు. ఆ తర్వాత ఇప్పుడు సవరణ చేపట్టారు. వక్ఫ్ సవరణ బిల్లు -2024 పార్లమెంట్ ముందుకొచ్చింది. సవరణ బిల్లు పాసయితే ముస్లిం సమాజానికి నష్టం జరుగుతుందని ఆయా సంఘాలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నాయి. ప్రతిపక్షాలు కూడా ఈ బిల్లుని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.ఇస్లాం సంప్రదాయం ప్రకారం ముస్లిం సమాజ ప్రయోజనం కోసం చేసే దానాన్ని, ఇచ్చే విరాళాన్ని వక్ఫ్ గా పరిగణిస్తారు. వక్ఫ్ ఆస్తులు భగవంతుడికి చెందుతాయని వారు నమ్ముతారు. ఢిల్లీ సుల్తానులనుంచి వక్ఫ్ సంప్రదాయం మొదలైంది. ఆ తర్వాత దాన్ని కొనసాగిస్తున్నారు. వక్ఫ్ భూముల్ని.. మసీదులు, మదర్సాలు, షాదీమంజిల్ లు, అనాథ ఆశ్రమాలు, శ్మశాన వాటికలకోసం వినియోగిస్తున్నారు. అయితే వక్ఫ్ ఆస్తులు చాలా వరకు అన్యాక్రాంతం అయ్యాయనేది ప్రధాన ఆరోపణ. వక్ఫ్ బోర్డ్ సమర్థంగా వాటిని నిర్వహించలేకపోవడం వల్లే అవి అన్యాక్రాంతం అయ్యాయని ప్రభుత్వం భావిస్తోంది. దీనిపై 2006లో అప్పటి యూపీఏ ప్రభుత్వం సచార్ కమిటీ వేసింది. ఆ కమిటీ నివేదిక ప్రకారం సుమారు 58,889 వక్ఫ్ స్థలాలు ప్రస్తుతం అన్యాక్రాంతంలో ఉన్నాయి. 13వేల ఆస్తులపై కోర్టు కేసులున్నాయి. ఇక 4.35 లక్షల ఆస్తుల గురించి తగిన సమాచారమే లేదు. సో.. ఇంత నష్టం జరుగుతున్నా చూస్తూ ఊరుకోవాలా అనేది ఎన్డీఏ ప్రభుత్వం వేస్తున్న ప్రశ్న. వక్ఫ్ ఆస్తుల్ని పరిరక్షించేందుకు కొత్త చట్టం పనికొస్తుందని అంటున్నారు నేతలు.ప్రస్తుతం దేశవ్యాప్తంగా 30 వక్ఫ్ బోర్డ్ లు ఉన్నాయి. ఆయా రాష్ట్రాల్లోని బోర్డులు వక్ఫ్ ఆస్తులని నిర్వహిస్తుంటాయి. అయితే కొత్త చట్టం అమలులోకి వస్తే బోర్డు సభ్యుల నియామకంలో ప్రభుత్వ పాత్ర గణనీయంగా పెరుగుతుంది. ఇప్పటి వరకు సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ సభ్యులందరూ ముస్లింలు ఉండేవారు. ఇకపై ఇద్దరు ముస్లిమేతరులకు సభ్యత్వం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ సభ్యుల్లో ఇద్దరు ముస్లిం మహిళలు కూడా ఉండాలని ప్రభుత్వం బిల్లులో ప్రతిపాదించింది. ఈ సవరణలను ముస్లిం సమాజం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.వక్ఫ్ వివాదాలపై ఇప్పటి వరకు వక్ఫ్ ట్రిబ్యునల్ తీర్పు అంతిమం. కానీ ఇకపై ఆ ట్రిబ్యునల్‌లో జిల్లా జడ్జితో పాటు రాష్ట్ర ప్రభుత్వం నియమించే అధికారి కూడా ఉండాలని బిల్లులో ప్రతిపాదించారు. వక్ఫ్ ట్రిబ్యునల్ తీర్పులను హైకోర్టులో సవాలు చేసే అవకాశం కూడా ఇచ్చారు. కొత్త చట్టంగా అమలులోకి వచ్చాక 6 నెలల లోపు దేశంలోని ప్రతి వక్ఫ్ ఆస్తినీ సెంట్రల్ పోర్టల్ లో విధిగా నమోదు చేయించాలి. ఇక వక్ఫ్ ఆస్తుల విషయంలో జిల్లా కలెక్టర్లకు కూడా అధికారాన్నిస్తోంది కొత్త బిల్లు.వక్ఫ్ బోర్డ్ ఆధీనంలో ఉన్న భూములను సరిగా వినియోగించుకుంటే వాటిపై ప్రతి ఏటా 1.2 లక్షల కోట్ల రూపాయల ఆదాయం వస్తుందనేది సచార్ కమిటీ నివేదిక చెబుతోంది. కానీ ప్రస్తుతం కేవలం ఏడాదికి 200 కోట్ల రూపాయలు మాత్రమే ఆదాయం వస్తోందట. తాజా సవరణ వల్ల ముస్లిం సమాజానికి భారీ నష్టం తప్పదని విశ్లేషకులు అంటున్నారు. అందుకే, ప్రతిపక్షలు తమ వాదనను బలంగా వినిపిస్తున్నాయి. జాతీయస్థాయిలో అన్ని పార్టీలకు షాక్ ఇచ్చింది తెలుగుదేశం. వక్ఫ్ బిల్లు సవరణ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా ఓటు వేసింది టిడిపి. మరోవైపు జెడియు సైతం తెలుగుదేశం పార్టీకి జత కలిసింది. కాంగ్రెస్ తో పాటు ఇండియా కూటమి ఆ రెండు పార్టీలపై పెంచిన ఒత్తిడి పనిచేయలేదు. పైగా తాము చేసిన పనికి సమర్థించుకున్నాయి ఆ రెండు పార్టీలు. ఈ బిల్లు సవరణ అనేది ముస్లింలకు ప్రయోజనమే తప్ప.. నష్టం కాదని కూడా వాదించాయి. దీంతో ముస్లిం ల్లో ఈ రెండు పార్టీలను దోషిగా నిలబెట్టాలన్న ప్రయత్నం విఫలమైనట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పైగా తాము ముస్లింలకు ప్రయోజనం చేకూర్చామే తప్ప.. నష్టపరచలేదని వారు రెండు పార్టీల ఎంపీలు లోక్సభ వేదికగా ప్రకటించారు. ఒక విధంగా చెప్పాలంటే ఈ అంశం ద్వారా ఎన్డీఏ కూటమిలో చీలికలు తేవాలన్న ప్రయత్నాలకు బాగానే చెక్ చెప్పాయి తెలుగుదేశం, జెడియు.

# పోలవరంపై కేంద్రంతో రాజీపడ్డ చంద్రబాబు

- మొదటి పేజీ తరువాయి

సామర్థ్యతో ప్రాజెక్ట్ ను వినియోగించుకునే అవకాశం ఉంటుంది. కృష్ణాడెల్టాకు కావాల్సిన 80 టీఎంసీలు, గోదావరి డెల్టా స్థిరీకరణ, విశాఖపట్నంలోని పారిశ్రామిక అవసరాలకు నీటిని, ఉత్తరాంధ్రకు తాగునీటిని అందించాలంటే ఖచ్చితంగా పోలవరం ఎత్తు 45.72 మీటర్లు ఉండాల్సిందే. అప్పుడే రిజర్వాయర్‌లో 194.6 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఏర్పడుతుంది.

**జలశక్తి వార్షిక నివేదికపై స్పందించండి**

తాజాగా 41.15 మీటర్లకే ప్రాజెక్ట్ ఎత్తును పరిమితం చేస్తూ, దానికి మాత్రమే నిధులు ఇస్తామని కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ తన వార్షిక నివేదికలో స్పష్టం చేసింది. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం అంగీకారం తెలిపారు. దీనికి గానూ రూ.12,157.53 కోట్లు ఇచ్చి ప్రాజెక్ట్ బాధ్యత నుంచి తప్పుకుంటున్నామని జలశక్తి శాఖ పేర్కొంది. ఇది తప్పని రాష్ట్రప్రభుత్వం చెప్పగలదా? తెలుగుదేశంకు వంతపాడే ఈనాడు, ఆంధ్రజ్యోతి దీనిని ఖండిస్తూ కథనం రాయగలవా? ప్రాజెక్ట్‌ను 45.72 మీటర్లకు ప్రాజెక్ట్ నిర్మాణం చేయాలంటే దానికి ఇంకా రూ.25వేల కోట్లు కేంద్రం ఇవ్వాల్సి ఉంది. దీనిని ఇవ్వడం కుదరదని కేంద్రప్రభుత్వం చేతెలెత్తేస్తే, సీఎం చంద్రబాబు దానికి అంగీకరించారు. పోలవరం పోయినా ఫరవాలేదు, ఆయనకు ఉన్న సొంత ప్రయోజనాలే ముఖ్యం. ఇది ఇలా ఉంటే కొత్తగా బనకచర్ల, గేమ్‌ఛేంజర్ అంటూ మరో కొత్త డ్రామాకు చంద్రబాబు తెరతీశారు. గోదావరిడెల్టా స్థిరీకరణకు కూడా నీరు అందించలేని స్థితికి పోలవరం ప్రాజెక్ట్‌ను తీసుకువస్తున్నారు. దీనిమీద గతంలోనే చాలాసార్లు మా ఆందోళనలను వెల్లడించాం. పోలవరం ఎత్తును తగ్గించేస్తున్నారంటే, లేదు తరువాత దీనిని మేం పూర్తి చేస్తామని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి రామానాయుడు సమర్థించుకుంటున్నారు. రాష్ట్రం కాదు నిధులు ఇచ్చే కేంద్రంతో ఈ మాట చెప్పించాలని డిమాండ్ చేస్తే వారి నుంచి ఎటువంటి సమాధానం లేదు. చాలా దుర్మార్గమైన విధానాలకు పాల్పడుతున్నారు. ముగ్గురు కేంద్రమంత్రులు ఉండి కూడా రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే కనీసం మాట్లాడటం లేదు. పోలవరం ప్రాజెక్ట్‌కు వెన్నుపోటు పొడుస్తున్నారు. పోలవరం అనేది స్వర్గీయ వైయస్ రాజశేఖరరెడ్డి గారి కల. ఈ రాష్ట్ర ప్రజల జీవనాడి. కేవలం 115.44 టీఎంసీలకు పరిమితమయ్యే పరిస్థితిని తీసుకువస్తున్నారు. దీనిపై పవన్ కళ్యాణ్ నోరు విప్పాలి.

**డైవర్షన్ పాలిటిక్స్‌లో షర్మిలమ్మదే సింహభాగం**

చంద్రబాబు ఎప్పుడు ఇబ్బందుల్లో ఉన్నా డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతుంటారు. వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ రాజ్యసభలో వైయస్ఆర్‌సీపీ విప్ జారీ చేసింది. ముస్లింలకు అండగా ఉంటామనే మా నిర్ణయాన్ని పార్లమెంట్ సాక్షిగా గట్టిగా వినిపించాం. అదే క్రమంలో తెలుగుదేశం ముస్లింలకు అన్యాయం జరిగేలా రాజ్యాంగ విరుద్ధంగా చేసిన వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు పలికి మైనార్టీల ఆగ్రహానికి గురయ్యింది. దీని నుంచి ప్రజల దృష్టిని మళ్ళించడానికి చంద్రబాబు తన రాజకీయ కుతంత్రాన్ని అమలు చేస్తున్నారు. చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్‌లో షర్మిలమ్మ సింహభాగంను పోషిస్తున్నారు. మొన్న వరదల విషయంలో కూడా చంద్రబాబును కాపాడటానికి షర్మిలమ్మను డైవర్షన్ పాలిటిక్స్ కింద ప్రయోగించారు.

**చంద్రబాబు చేతుల్లో కీలుబొమ్మ**

రాజకీయంగా వైయస్ జగన్ గారితో పోటీ పడాల్సిన అవసరం షర్మిలమ్మకు లేదు. వైయస్ఆర్ మరణం తరువాత కాంగ్రెస్, చంద్రబాబులు కలిసి చేసిన దుర్మార్గమైన రాజకీయాల వల్ల వైయస్ జగన్ పదహారు నెలల పాటు జైలులో ఉండాల్సి వచ్చింది. అలాంటి కాంగ్రెస్‌తో షర్మిలమ్మ చేతులు కలిపారు. తొలుత తెలంగాణలో సొంత పార్టీ పెట్టి, తరువాత కాంగ్రెస్‌లో చేరి, అక్కడి నుంచి ఏపీకి వచ్చి వైయస్ జగన్ పై యుద్ధం ప్రకటిస్తున్నారు. మీకు ఆస్తుల తగాదా ఉందా? రాజకీయ తగాదా ఉందా? లేదా రాజకీయంగా చంద్రబాబుకు సహాయం చేయాలనే కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నారా? చంద్రబాబు చేతుల్లో కీలుబొమ్మలా మారారు. డైవర్షన్ పాలిటిక్స్ చేయాలనుకున్నప్పుడల్లా షర్మిలమ్మ వచ్చి మాట్లాడుతున్నారు. లడ్డూ వ్యవహారం సీరియస్ గా ఉన్నప్పుడు షర్మిలమ్మ వచ్చి వేరే అంశాలతో విషయాన్ని డైవర్ట్ చేశారు. ఆస్తి తగాదాలు ఉంటే కోర్ట్‌లో తేల్చుకోవాలి. ఎప్పుడైనా మీకు కంపెనీలో వాటాలు ఉన్నట్లు మీరు చూశారా? వివాహం జరిగి పాతికేళ్ళ కిందట వెళ్ళిపోయిన చెల్లెలుకు వాటాలు ఇస్తారా? చంద్రబాబుకు కూడా ఇద్దరు చెల్లెల్లు ఉన్నారు. హెరిటేజ్‌లో వారికి వాటా ఇస్తారా? వైయస్ఆర్ మరణం తరువాత వైయస్ జగన్‌కు చెందిన అన్ని ఆస్తులపైనా కేసులుండి అటాచ్ చేశారు. ఆ కేసులు తేలకుండానే నాకు ఆస్తిలో వాటాలు ఇవ్వాలని ఎలా అడుగుతున్నారు? అన్నకు ఇష్టం అయితే, ప్రేమ ఉంటే వాటా ఇస్తారే తప్ప హక్కుగా మీకు వాటాలు ఎలా ఇస్తారు? ఇప్పటికే కోర్ట్‌కు వెళ్ళారు. అక్కడ తేల్చుకోవాలే తప్ప వ్యక్తిగత కక్షతో చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్‌కు పావుగా ఉపయోగపడటం దురదృష్టకరం. షర్మిలమ్మ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా వ్యవహరించాలే తప్ప, వైయస్ జగన్ గారిని వేధించడమే లక్ష్యంగా పనిచేయడం సరికాదు. ఎన్నికల సమయంలో వైయస్ జగన్ గారికి దెబ్బ తగిలితే దానిపైన కూడా షర్మిలమ్మ చేసిన వ్యాఖ్యానాలు అందరినీ బాధించాయి. షర్మిలమ్మ నైతికతను ప్రశ్ని స్తున్నాం. వైయస్ఆర్ మరణం తరువాత కాంగ్రెస్‌పార్టీ వ్యవహరించిన తీరు, వైయస్ జగన్‌ను పదహారు మాసాలు జైలుపాలు చేసిన కక్షసాధింపులు చూసి కూడా ఆ పార్టీలో ఎలా చేరారు? ఇదేనా మీ చిత్తశుద్ధి?

# రాజ్యాంగ విరుద్ధ వక్ఫ్ బిల్లుకు చంద్రబాబు మద్దతిచ్చారు

- మొదటి పేజీ తరువాయి

రాజ్యసభలో వైయస్ఆర్‌సీపీ వక్ఫ్ సవరణ బిల్లు సందర్భంగా విప్ జారీ చేయలేదంటూ చంద్రబాబు తన పచ్చమూకతో సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారానికి తెగబడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన నాటి నుంచి నిన్నటి అప్పులు, నేటి వక్ఫ్ సవరణ బిల్లు వరకు చంద్రబాబు అబద్దాలకు అంతు లేకుండా పోతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఆయన ఇంకా ఏమన్నారంటే...**

టీడీపీ అధినేత చంద్రబాబు తాజాగా మరోసారి మైనార్టీలకు వెన్నుపోటు పొడిచారు. ఎన్నికల్లో వారిని ఓటు బ్యాంకుగా వాడుకున్నారు. మైనార్టీలకు నష్టం జరిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించను అని ఎన్నికల సమయంలో ఘంటాపథంగా చెప్పారు. తాజాగా వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు పలకడం ద్వారా తన నిజస్వరూపాన్ని బయటపెట్టుకున్నారు. టీడీపీ చేసిన ద్రోహాన్ని ముస్లిం మైనార్టీలు చర్చించుకుంటున్నారు. ముస్లింలు దీనిపై ప్రశ్నిస్తుండటంతో చంద్రబాబు తనకు అలవాటు అయినా డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడ్డారు. రాజ్యసభలో వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ ఎంపీలకు వైయస్ఆర్‌సీపీ విప్ జారీ చేయలేదని, బిల్లుకు అనుకూలంగా ఓటు వేసిందంటూ తప్పుడు వార్తలను సోషల్ మీడియాలోప్రచారం చేయిస్తున్నారు. టీడీపీ అనుకూల జర్నలిస్ట్‌లతో ఈ తప్పుడు వార్తలను పెద్ద ఎత్తున వైరల్ చేయిస్తున్నారు. చాలా స్పష్టంగా వైయస్ఆర్‌సీపీ రాజ్యసభలో జారీ చేసిన విప్‌ను కూడా ఈ మీడియా సమావేశంలో ప్రదర్శిస్తున్నాను. గతంలోనే ఈ బిల్లును వైయస్ఆర్‌సీపీ పూర్తిగా వ్యతిరేకిస్తోందని పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ చాలా స్పష్టంగా చెప్పారు. రాజ్యాంగ విరుద్ధమైన ఈ బిల్లుకు పార్లమెంట్ రెండు సభల్లోనూ వైయస్ఆర్‌సీపీ వ్యతిరేకంగా ఓటు వేయడం దేశం మొత్తం చేసింది. మైనార్టీలకు వైయస్ఆర్‌సీపీ అండగా ఉంటుందని, వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధమంటూ పార్టీ ఎంపీ, పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి రాజ్యసభలో మాట్లాడిన మాటలను దేశమంతా టీవీల్లో చూసింది. వాస్తవాలు ఇలా ఉంటే చంద్రబాబు మాత్రం అబద్దాలతో విషం చిమ్మే కార్యక్రమాన్ని తనకు అనుకూల మీడియా ద్వారా ప్రచారం చేస్తున్నారు.

**అబద్దాలతోనే బాబు రాజకీయ జీవితం**

ఎన్టీఆర్ కు వెన్నుపోటు పొడిచిన నాటి నుంచి నిన్నటి అప్పులకు సంబంధించిన అబద్దాల నుంచి నేటి పీ4 కార్యక్రమం వరకు అన్ని చంద్రబాబు చెప్పిన పచ్చి అబద్దాలే. ఎన్నికలకు ముందు ప్రభుత్వ అప్పులు

రూ. 14 లక్షల కోట్లు అంటూ పదేపదే చెప్పాడు. ఇప్పుడు రూ.పది లక్షల కోట్లు అప్పులు ఉన్నాయని అన్నారు. ఆధారాలు చూపమంటే ముఖం చాటేస్తున్నారు. మొత్తం రాష్ట్ర అప్పులు రూ.5.62 లక్షల కోట్లు అని కేంద్రప్రభుత్వం తేల్చి చెప్పింది. పీ4కి సంబంధించి సమాజంలో 20 శాతం పేదలను పదిశాతం సంపన్నుల ద్వారా పేదరికం నుంచి బయటకు తీసుకువస్తానని చంద్రబాబు చెప్పుకుంటున్నారు. రాష్ట్రంలో 1.61 కోట్ల కుటుంబాలు ఉంటే దానిలో 1.41 కోట్ల కుటుంబాలు తెల్లరేషన్ కార్డు అంటే దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారు. అంటే 90 శాతం పేదవారే ఉన్నారు. కేవలం 8.60 లక్షల కుటుంబాలు మాత్రమే ఆదాయపన్ను కడుతున్నాయి. వాస్తవాలు ఇలా ఉంటే చంద్రబాబు దీనికి విరుద్ధంగా ఎలా అబద్దాలు చెబుతున్నారు? మొత్తం చంద్రబాబు రాజకీయ జీవితమే అబద్దాలతో నిండిపోయింది. దానికి కొనసాగింపే తాజాగా వక్ఫ్ సవరణ బిల్లుకు వైయస్ఆర్‌సీపీ విప్ జారీ చేయలేదని చెప్పడం.

# చైనా కూడా తగ్గేదే లేదు: అమెరికాపై 34శాతం సుంకాలు

- మొదటి పేజీ తరువాయి

నుంచి దిగుమతులపై ఉన్న పన్నులకు అదనంగా ఈ టారిఫ్‌లు కూడా విధించనున్నారు. కానీ, ఇప్పటికే అమల్లో ఉన్న పన్ను, ఇతర మినహాయింపు పాలసీలు కూడా కొనసాగనున్నాయి. మార్గం మధ్యలో ఉన్న సరకులు మే 13లోపు చేరుకొంటే.. వాటికి మాత్రం మినహాయింపు లభించనుంది. నిన్న ట్రంప్ 34శాతం అదనపు సుంకాలను విధించడంపై బీజింగ్ తీవ్రంగా స్పందించింది. తాము తగిన విధంగా ప్రతిస్పందిస్తామని పేర్కొంది. చైనా నుంచి అమెరికాకు ఏటా సుమారు 438 బిలియన్ డాలర్ల వస్తువులు ఎగుమతి అవుతుంటాయి. ఇక అమెరికాతో వాణిజ్య చర్చలపై చైనా స్పందిస్తూ.. తాము వాణిజ్య ఆందోళనలపై వాషింగ్టన్‌తో టచ్‌లో ఉన్నామని చెప్పారు. సమ హోదాలో చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకొంటామని బీజింగ్ వెల్లడించింది. “చైనా సహా పలు దేశాలపై అమెరికా పరస్పర సుంకాలను విధించింది. ఇది ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలకు పూర్తిగా విరుద్ధం. అంతేకాదు.. నిబంధనల ఆధారంగా పనిచేసే బహుళపక్ష వాణిజ్య వ్యవస్థను పట్టించుకోలేదు. మా ప్రయోజనాలను రక్షించుకొనేందుకు స్పందించే హక్కు మాకుంది” అని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి పేర్కొన్నారు.ఆసియాన్, ఐరోపా సమాఖ్యల తర్వాత అత్యధికంగా చైనా వస్తువులు అమెరికాకే ఎగుమతి అవుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. 2024లో అమెరికా-చైనాల మొత్తం వాణిజ్యం విలువ 582.4 బిలియన్ డాలర్లు. అమెరికా నుంచి చైనా దిగుమతి చేసుకొనే వస్తువుల విలువ 143.5 బిలియన్ డాలర్లుగా ఉంది.

# ఎమ్మెల్సీగా నాగబాబు తొలి అధికారిక కార్యక్రమం... పోటాపోటీగా నినాదాలు చేసిన టీడీపీ, జనసేన కార్యకర్తలు

- మొదటి పేజీ తరువాయి

గొ ల్లప్రోలు మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అన్న క్యాంటీన్ ను నాగబాబు ప్రారంభించారు. అన్న క్యాంటీన్ ప్రారంభం సందర్భంగా అక్కడ కొంత ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. టీడీపీ, జనసేన కార్యకర్తలు పోటీపోటీగా నినాదాలు చేశారు. జై వర్మ అంటూ టీడీపీ శ్రేణులు, జై జనసేన అంటూ జనసేన శ్రేణులు నినదించాయి. అన్న క్యాంటీన్ దగ్గర ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో టీడీపీ నేత వర్మ ఫొటో లేదు. దీంతో ఆయనకు మద్దతుగా టీడీపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఎవరి పార్టీ జెండాలతో ఆ పార్టీ కార్యకర్తలు హడావుడి చేశారు.ద

మరోవైపు ఈ కార్యక్రమానికి వర్మను ఆహ్వానించినప్పటికీ ఆయన దూరంగా ఉన్నారు. వేరే కార్యక్రమాలు ఉండటం వల్ల క్యాంటీన్ కార్యక్రమానికి తాను రావడం లేదని వర్మ తెలిపారు. మరోవైపు కార్యక్రమం ముగిసిన తర్వాత నాగబాబు కారు ఎక్కుతుండగా... జై వర్మ, వర్మ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ టీడీపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. అయితే, నాగబాబు ఇవేమీ పట్టించుకోకుండా వెళ్లిపోయారు.

## ఏపీ హైకోర్టులో టీటీడీకి రిలీఫ్

**పెన్ పవర్ డెస్క్:** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)కి ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయ ప్రధాన అర్చక పదవి నుంచి తనను తిరుమల శ్రీవారి ఆలయం ప్రధాన అర్చకుడిగా బదిలీ చేయాలంటూ పెద్దింటి కుటుంబానికి చెందిన శ్రీనివాస దీక్షితులు వేసిన పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. శ్రీనివాస దీక్షితులు పిటిషన్ పై ఈరోజు విచారణ జరిపిన హైకోర్టు... టీటీడీ పాలనాపరమైన అంశాల్లో జోక్యం చేసుకోలేమని తెలిపింది. టీటీడీ ఎక్కడ విధులు కేటాయిస్తే అక్కడ ఉద్యోగిగా విధులు నిర్వహించాలని శ్రీనివాస దీక్షితులుకు ఆదేశాలు జారీ చేసింది.

## ఏపీలో 38 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్ల ప్రకటన

- మొదటి పేజీ తరువాయి

చేశారు. ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల గెలుపుల్లో ప్రధాన పాత్ర పోషించారు. అయితే వీరందరినీ దృష్టిలో ఉంచుకున్న చంద్రబాబు, పవన్ ఇప్పటికే కొందరికి మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవులు కట్టబెట్టారు.

ఇప్పుడు మరికొన్ని పదవులకు నేతలను నియమించారు. కూటమి ధర్మాన్ని పాటిస్తూ ఆ లిస్టును విడుదల చేశారు. తాజాగా 38 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను నియమించారు. తెలుగుదేశం పార్టీకి చెందిన నేతలకు 31 పదవులు, జనసేనకు 6, బీజేపీకి ఒక స్థానం కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇంకా కొన్ని మార్కెట్ కమిటీలు మిగిలి ఉండటంతో వాటిని కూడా త్వరలోనే భర్తీ చేయనున్నారు. ఈ మేరకు కసరత్తులు చేయనున్నారు. తాజా జాబితాలో పేర్లు లేని నేతలు మిగిలిన పోస్టుల్లోనూ తమకు అవకాశం దక్కుందనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

## ఫైర్ సేఫ్టీ అలారం ఎందుకు పని చేయలేదో దర్యాప్తు చేస్తున్నాం

- మొదటి పేజీ తరువాయి

అగ్నిప్రమాదంపై శాఖాపరమైన విచారణ జరుగుతుందని చెప్పారు. బ్యాటరీ రూమ్ పూర్తిగా కాలిపోయిందని తెలిపారు. ఫైర్ సేఫ్టీ అలారం ఎందుకు పని చేయలేదో దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో విచారణ జరుగుతుందని తెలిపారు. సచివాలయంలోని అన్ని బ్లాక్స్ ను పూర్తిగా తనిఖీ చేసి అగ్నిప్రమాదాల విషయంలో ఏమేరకు సురక్షితంగా ఉన్నాయో రిపోర్టు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. డిప్యూటీ సీఎం, హోం మంత్రి, ఆర్థిక మంత్రి ఉండే కీలక బ్లాకులో ప్రమాదం జరగడం పట్ల ఆమె ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

## నూతన మైనింగ్ పాలసీతో సమస్యల పరిష్కారం

- మొదటి పేజీ తరువాయి

ప్లాంట్లు వస్తున్నాయన్నారు. ప్రాసెసింగ్ రంగంలో విస్తారమైన ఉద్యోగ అవకాశాలున్నాయని చెప్పారు. వివిధ ఖనిజాల ఎగుమతితో ఆదాయం పెంచుకునేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నట్లు తెలిపారు.

## కాంగ్రెస్ నేతకు గుండెపోటు.. సీపీఆర్ చేసి కాపాడిన ఎమ్మెల్యే

**పెన్ పవర్ డెస్క్:** భద్రాచలంలో గుండెపోటుతో అపస్మారక స్థితిలోకి వెళ్లిన కాంగ్రెస్ నేతను స్థానిక ఎమ్మెల్యే, డాక్టర్ తెల్లం వెంకట్రావు సీపీఆర్ చేసి రక్షించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరావు పర్యటన సందర్భంగా పార్టీకి చెందిన నేతలంతా భద్రాచలానికి వచ్చారు. ఈ సమయంలో ఒక కాంగ్రెస్ నేత ఒక్కసారిగా గుండెపోటుతో కుప్పకూలాడు. దీంతో అక్కడే ఉన్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తక్షణమే స్పందించి సీపీఆర్ చేయడంతో ప్రాణాపాయం తప్పింది. అనంతరం కాంగ్రెస్ నేతను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.

## సచివాలయంలో అగ్ని ప్రమాదం... ప్రమాదస్థలాన్ని పరిశీలించిన సీఎం చంద్రబాబు

- మొదటి పేజీ తరువాయి

మీనా, ఫైర్ డీజీ మాదిరెడ్డి ప్రతాప్ వివరించారు. ఈ సందర్భంగా ప్రమాదం ద్వారా జరిగిన ఆస్తి నష్టంపై అధికారుల వద్ద సీఎం ఆరా తీసినట్లు తెలుస్తోంది.

కాగా, సచివాలయంలోని రెండో బ్లాక్‌లోనే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోం మంత్రి వంగలపూడి అనిత, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, టూరిజం మంత్రి కందుల దుర్గేశ్, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేషీలు ఉన్న విషయం తెలిసిందే.

# తిరుచి వాహనంపై ఊరేగిన కోదండరాం స్వామి




**కార్వేటినగరం/పెన్ పవర్/ఏప్రిల్ 04 :** కార్వేటి నగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో ఆవరణంలో శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాల భాగంగా మొదటి రోజు శ్రీరామచంద్ర మూర్తి తిరుచి వాహనంపై ఊరేగు తూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఉదయం ఆలయంలో సుప్రభాత సేవతో మేల్కొల్పి శుద్ధి తోమాల సేవ కొలువు పంచాంగ శ్రవణం , అర్చన మొదటి గంట కార్యక్రమాలు నిర్వహించి, ఉత్సవ మూర్తులకు పాలు పెరుగు తేనే హరిద్రవంతో కూడిన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం ఉత్సవమూర్తులకు వేద పండితులు మంత్రోచ్చారణ నడుమ ఊంజల సేవ నిర్వహించారు. అనంతరం స్వామివారు తిరుచి వాహనంపై సర్వాంగ సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు కర్పూర హారతి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఊరేగింపు అనంతరం స్వామివారికి ఏకాంత సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సురేష్ కుమారు, షరాబు రమేష్ బాబు, ప్రధాన అర్చకులు గోపాలచార్యులు, శబరినాథ్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పెన్ పవర్
వై.ఎస్.ఆర్. కడప
అన్నమయ్య జిల్లా

# రైతుల సంతోషమే కూటమి ప్రభుత్వం ఉద్దేశ్యం

## – రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్





వెంకటగిరి పెన్ పవర్ ఏప్రిల్ 04 : రైతుల సంతోషమే కూటమి ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. 7000 మంది రైతుల నుండి 74 వేల మెట్రిక్ టన్నులు వరి ధాన్యం కొనుగోలు చేసి రూ.154 కోట్లు రైతులు చెల్లించడం జరిగిందన్నారు. 24 గంటల్లోనే రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. రైతు నుండి ప్రతి బస్తా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతుల సంతోషమే కూటమి ప్రభుత్వము ముఖ్య ఉద్దేశ్యమన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి రైతులు పండించిన ప్రతి బస్తాను ప్రభుత్వము కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పౌర శుక్రవారం సాయంత్రం వెంకటగిరి మండలం యాతలూరు గ్రామము నందు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, రైల్వే కోడూరు ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ శ్రీధర్, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, గ్రామ సర్పంచ్ పెంచాలమ్మల తో కలసి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ రైతు సేవ కేంద్రం ద్వారా ధాన్యము కొనుగోలు రబీ సీజన్ 2024 – 25 సంవత్సరానికి సంబంధించి రైతులతో నిర్వహించిన ముఖా ముఖి కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటుగా ప్రతి బస్తాను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ధైర్యంగా ఉండాలన్నారు. రైతుల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం వచ్చిన ఎనిమిది నెలలోనే 7 వేల మంది రైతుల నుంచి 74 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 154 కోట్లు రైతుల ఖాతాలకు జమ చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతు సంతోషంగా ఉండాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముఖ్య ఉద్దేశం అన్నారు. జిల్లాలో 134 రైతు సేవా కేంద్రాల ద్వారా రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతోందని తెలిపారు. గత ప్రభుత్వం రైతులకు బకాయిలు చెల్లించకుండా పెండింగ్ పెట్టిన 1674 కోట్ల రూపాయల బకాయిలను కూటమి ప్రభుత్వం రైతులకు చెల్లించడం జరిగింది అన్నారు. రైతుల అనుభవాలను, వారి కష్టాలను తెలుసుకొనడానికి యాతలూరు గ్రామానికి రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఓ లక్ష్మి, డిఎం సివిల్ సప్లైస్ సుమతీ, మండల తహశీల్దార్, ఎంపిడిఓ మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీల నేతలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### డాటెడ్ ల్యాండ్స్ సమస్యల పరిష్కారం కోసం...

# వస్తున్న అర్జీలకు పరిష్కరించేందుకు చర్యలు

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, పెన్ పవర్ ఏప్రిల్ 04 :** అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం అనంతపురం డివిజన్‌కు సంబంధించి జిల్లాస్థాయి డాటెడ్ ల్యాండ్స్ కమిటీ, డిఎల్సి/ డిఎల్ఎన్సి సమావేశాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిషేధిత జాబితాలో ఉన్న డాటెడ్ ల్యాండ్స్‌ని తొలగించేందుకు, "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వస్తున్న అర్జీలకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతివారం షెడ్యూల్ చేసుకుని జిల్లాస్థాయి డాటెడ్ ల్యాండ్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో 22ఏకు సంబంధించి బుక్కరాయసముద్రం, కళ్యాణదుర్గం మండలాలకి సంబంధించిన 6 కేసులకు సంబంధించి విచారించగా, అందులో 5 కేసులను ఆమోదించడం జరగగా, 1 కేసును తిరస్కరించడం జరిగింది. డాటెడ్ ల్యాండ్స్ కి సంబంధించి బుక్కరాయసముద్రం మండలానికి సంబంధించిన 2 కేసులకు సంబంధించి విచారించగా, 2 కేసులను ఆమోదించడం జరిగింది. అలాగే రాయదుర్గం మున్సిపాలిటీకి సంబంధించి డిఎల్ఎన్సి (డిస్ట్రిక్ లెవెల్ నెగోషియేషన్) నిర్వహించి ఒక ఎకరా 43 లక్షలకు నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్, ఆర్డీఓలు కేశవ నాయుడు, వసంతబాబు, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, ఆయా మండలాల తహసీల్దార్ లు పుణ్యవతి, మహబూబ్ భాష, భాస్కర్, నాగరాజు, కలెక్టరేట్ ఈ సెక్షన్ డిటి ప్రభంజన్ రెడ్డి, రాయదుర్గం మున్సిపల్ కమిషనర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాధాన్యతా రంగాల లక్ష్యాలను అధిగమించాలి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి







**కడప పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ , ఏప్రిల్ 4 :** ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా.. అన్ని ప్రాధాన్యతా రంగాలను మరింత పటిష్టం చేసి.. జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి.. అన్ని రకాల ప్రాధాన్యతా రంగాలకు చెందిన జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా రంగాల్లో జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలు, సాధించాల్సిన ప్రగతి.. తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సంబందిత అధికారులతో సమీక్షించారు. ఎపిఎంఐపీ ద్వారా జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పశుసంవర్ధక శాఖను మరింత విస్తృతం చేస్తూ.. పాడి పరిశ్రమ, పౌల్ట్రీ, గొర్రెలు, మేకల పెంపకందార్లను ఆర్థికంగా ముందుకు నడిపే సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. మత్స్య శాఖకు సంబంధించి.. జిల్లాలోని అన్ని రిజర్వాయర్లు, నీటి వనరు ఉన్న ప్రాంతాల్లో చేపల ఉత్పత్తిని పెంపొందించాలన్నారు. ప్రాధాన్యత రంగాలకు చెందిన జిల్లా అధికారులు ఆయా రంగాలలో నిర్దేశించిన లక్ష్యాలను యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని సూచించారు. అలాగే వర్షాలకు దెబ్బతిన్న పంటల నష్టం పై రిపోర్ట్ అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ జేడి నాగేశ్వరరావు, పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి డా.శారదా, ఉద్యాన శాఖ జిల్లా అధికారిని సుభాషిని,ఏపీఎంఐపి పీడీ వెంకటేశ్వర రెడ్డి, మార్కెటింగ్ శాఖ, మత్స్యశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పవన్‌తో వినుత కోట



**శ్రీ కాళహస్తి, పెన్ పవర్ ప్రతినిధి, ఏప్రిల్ 4 :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంగళగిరిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో గురువారం శ్రీ కాళహస్తి జనసేన ఇన్చార్జ్ వినుత కోట మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని రాజకీయ అంశాల, పార్టీ స్థితి గతులను ఆమె పవన్ కళ్యాణ్కు వివరించారు. అనంతరం ఆమె పవన్ తో కలిసి తిరుపతి– పళని నూతన బస్సు సర్వీసు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

# రాజ్యసభలో వక్స్ బిల్లుకు ఆమోదం



**న్యూఢిల్లీ, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 4 :** ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న వక్ఫ్ సవరణ బిల్లుకు రాజ్యసభ ఆమోదం తెలిపింది. బిల్లుకు అనుకూలంగా 128, వ్యతిరేకంగా 95 ఓట్లు వచ్చాయి. కాగా ఈ నెల 2న ఈ బిల్లు లోక్సభలో కూడా ఆమోదం పొందిన విషయం తెలిసిందే. సుదీర్ఘ చర్చ అనంతరం రాజ్యసభలో ఈ బిల్లుకు ఆమోదం లభించింది. అర్ధరాత్రి దాటేవరకూ సభలో విస్తృత చర్చ జరిగింది.

# సబ్ జైలును సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జ్ ఎమ్ఎస్ భారతి



**శ్రీకాళహస్తి , పెన్ పవర్ ప్రతినిధి ,ఏప్రిల్ 4 :** హైకోర్టు, ఆంధ్రప్రదేశ్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లా పరిధిలో ఉన్న అన్ని కోర్ట్ లను సందర్శించి, వచ్చేనెల మే 10వ తేదీ జరుగు జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం విజయవంతం చేయాలని అవగాహన కల్పించుటకు శ్రీకాళహస్తి కోర్ట్ ఆవరణలో పోలీస్ అధికారులు, న్యాయవాదులకు, కోర్ట్ సిబ్బందికి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైంది. ఈ కార్యక్రమంనకు ముఖ్యఅతిథిగా ఎమ్ఎస్. భారతి, చిత్తూరు జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జ్,పోలీస్ అధికారులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ,పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి పట్టణంలోని సబ్ జైలును సందర్శించడం జరిగింది. జైలు రూమ్ లోని పరిశుభ్రత , వంటశాల, స్టోర్ రూమ్, బాత్రూంలను పరిశీలించారు. ప్రతి ఖైదీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. న్యాయమూర్తి భారతి మాట్లాడుతూ... ప్రతి ఒక్క రిమాండ్ ఖైదీలకు తప్పక చట్టం పై అవగాహనా కలిగివుండాలి అన్నారు. అలాగే బెయిల్ గురించి, ఉచిత న్యాయం, న్యాయ చట్టం... మొదలైన చట్టాలపై అవగాహనా కలిగి ఉండాలని తెలిపారు. మీ పరిసరప్రాంతాలు పరిశుభ్రముగా ఉండాలని తెలిపారు. మీకు ఏ సమస్యవున్న ఒక అర్జీ రూపంలో ఇచ్చినచో మీ సమస్య పరిష్కరించు టకు ప్రయత్నిస్తామని తెలిపారు. అలాగే రాబోవు మే 10 వతేది జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలని కక్ష దారులకు, న్యాయవాదులకు తెలిపారు.



# మహిళల జీవన ప్రమాణాలను పెంపొందించడమే లక్ష్యం

- రాష్ట్ర సెర్ప్ సీఈఓ కరుణ వాకటి
- గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు తలసరి ఆదాయం పెంచేలా చర్యలు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్‌లి
- రాష్ట్రంలో ఫ్లిప్ కార్ట్ మరియు సెర్ప్ ఆధ్వర్యంలో అనంతపురంలో తొలి వర్క్ షాపు






**అనంతపురం పెన్ పవర్ ఏప్రిల్ 4 :** మహిళల జీవన ప్రమాణాలను పెంపొందించడమే లక్ష్యమని రాష్ట్ర సెర్ప్ సీఈఓ కరుణ వాకటి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం నగరంలోని అలెగ్జాండర్ హోటల్ లో విలువ ఆధారిత మార్కెటింగ్ (వాల్యూ చేంజ్ డెవలప్మెంట్ అండ్ మార్కెటింగ్ ఇంటర్వెన్షన్) పై రాష్ట్రస్థాయి వర్క్ షాప్ ను నిర్వహించగా, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి రాష్ట్ర సెర్ప్ సీఈఓ కరుణ వాకటి,పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సెర్ప్ సీఈఓ కరుణ వాకటి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళల జీవన ప్రమాణాలను పెంపొందించడమే లక్ష్యంగా ఫ్లిప్ కార్ట్ మరియు సెర్ప్ ఆధ్వర్యంలో ఎంఓయూ కుదుర్చుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముందుకు వచ్చి నందుకు ఫ్లిప్కార్ట్ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. కందులు, వేరుశనగ, బియ్యం, చిరుధాన్యాలు, తదితర పంటలలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు పిడిలు, డిపిఎంలు, అత్యంత ప్రముఖ పాత్ర పోషించాలన్నారు. రైతుల పండించే పంటలలో నాణ్యత చాలా ముఖ్యమన్నారు. మార్కెట్‌తో అనుసంధానించ బడిన ఉత్పత్తి దారుల సమూహాలను స్థాపించడానికి అట్టడుగు వ్యవసాయ వర్గాల నుండి గ్రామీణ మహిళల ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం Flipkart కృషి చేస్తోందన్నారు. వాల్యూ చైన్ డెవలప్మెంట్ (వేరుశెనగ, బెంగాల్ గ్రాము, మొక్కజొన్న, మినుములు) మార్కెటింగ్ ఇంటర్వెన్షన్‌పై ఫ్లిప్‌కార్ట్ (MOU భాగస్వామి) సహకారంతో 4 ఏప్రిల్ 2025న పైలట్ ప్రాతిపదికన అనంతపురం, శ్రీ సత్యసాయి, కడప, కర్నూలు, నంద్యాల జిల్లాలకు సంబంధించి ఒక రోజు రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ నిర్వహించబడుతోందన్నారు. దీనిని రైతులంతా ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ అనంతపురం నగరంలోని అలెగ్జాండర్ హోటల్లో రీజినల్ లెవెల్ వర్క్ షాప్ సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతపురం జిల్లా కేంద్రంగా నిర్వహించిన ఈ వర్క్ షాప్‌లో అనంతపురం, శ్రీ సత్య సాయి, కడప, కర్నూలు, నంద్యాల తరువాయి 5లో..

# ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసి భూగర్భ నీటి జలాలు పెంపు : కలెక్టర్



**చిత్తూరు పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 4 :** జిల్లాలో 2025–26 ఆర్థిక సంవత్సరానికి ఎం జి ఎన్ ఆర్ జి ఎస్ కింద రూ.150 కోట్లతో పనులు చేపట్టనున్నాం. ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసి భూగర్భ నీటి మట్టం పెంపుకు చర్యలు. ప్రజా ప్రతినిధుల సూచనలను పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి పనులు మంజూరు చేస్తాం. ఎస్‌సి, ఎస్‌టి హ్యాబిటేషన్స్‌లో వంద శాతం సిసి రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ జిల్లాలో ఎంజిఎన్ఆర్‌జిఎస్ కింద 2025–26 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ.150 కోట్లతో మెటీరియల్ కాంపోనెంట్ పనులను చేపట్టనున్నామని, అభివృద్ధి పనుల మంజూరులో శాసన సభ్యులు, శాసన మండలి సభ్యుల సూచనలు, అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో 2025–26 ఆర్థిక సంవత్సరానికి గానూ ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ కింద చేపట్టనున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రధానంగా ఫారం పాండ్ల నిర్మాణం, సిసి రోడ్ల నిర్మాణం చేపట్టనున్నామని తెలిపారు. 2024–25 ఖరీఫ్ సీజన్ ను అనుసరించి జిల్లాలో 50 శాతం ప్రాంతాలను కరువు ప్రాంతాలుగా గుర్తించడం జరిగిందని, భూగర్భ జల వనరులు జిల్లాలో 50 శాతం మండలాలలో తగ్గడాన్ని గుర్తించామన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఫారం పాండ్ ల నిర్మాణం చేపట్టి భూగర్భ నీటి మట్టాన్ని పెంచడానికి చర్యలు చేపట్టామని, ఇందులో భాగంగా 2025–26 సం.నికి జిల్లాలో 13,000 ఫారం పాండ్ల నిర్మాణం చేపట్టనున్నామన్నారు. ఒక్కో ఫారం పాండ్ నిర్మాణానికి రూ.40 వేల నుండి రూ.60 వేల వరకు ఖర్చు అవుతుందని, ఒక ఫారం పాండ్ ద్వారా ఒక లక్ష లీటర్ల నీటిని నిల్వ చేయడంతో పాటు భూగర్భ జల మట్టాన్ని పెంచవచ్చునన్నారు. 2024–25 ఆర్థిక సంవత్సరంలో 3,253 ఫారం పాండ్ల నిర్మాణాలను ప్రారంభించి 1400 ఫారం పాండ్ల నిర్మాణాలను పూర్తి చేశామన్నారు.

సిసి రోడ్ల నిర్మాణాలకు సంబంధించి రూ.79 కోట్లతో 1,605 పనులు చేపట్టి ఇప్పటి వరకు1,326 పనులు పూర్తి చేశామని, ఇందుకు సంబంధించి రూ.25 కోట్ల రూపాయల బిల్లులు చెల్లింపు చేయడం జరిగిందన్నారు. చిత్తూరు - వేలూరు, యాదమరి–చిత్తూరు రోడ్ పనులు, పలమనేరు నియోజకవర్గంలో బిటి రోడ్ల నిర్మాణం, 25 స్కూల్ కాంపౌండ్ పనులు పురోగతిలో ఉన్నవన్నారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ కింద రూ.150 కోట్లతో బిటి రోడ్లు, సిసి రోడ్లు, కాలువలో పూడికతీత పనులను చేపట్టనున్నామని, దీనితో పాటు ప్రతి ప్రభుత్వ పాఠశాలకు ఒక ఆట స్థలం ఉండాలన్న ఉద్దేశ్యంతో అవసరాన్ని మేరకు రూ.8 లక్షలతో ఆట స్థలం ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అభివృద్ధి పనులు మంజూరుకు ఎంఎల్ఏ లు, ఎంఎల్సీల సూచనలు, అభ్యర్థనను పరిగాణలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. చెరువులకు నీరు చేరే ప్రధాన కాలువలలో పూడికతీత పనులు చేపట్టి వర్షాకాలంలో నీటిని నిలువ చేసే కార్యక్రమం చేపట్టానున్నామన్నారు. ఎస్సి, ఎస్టి హ్యాబిటేషన్స్ లో వంద శాతం సిసి రోడ్ల నిర్మాణం పనులు చేపడతామన్నారు.

కంప్యూటర్ ఆపరేటర్ పెంచలయ్య, ఏవిఆర్ స్కూల్ యాజమాన్యంపై

## ఫోక్సో యాక్ట్ కేసు నమోదు చేయాలి

ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎం.ఓబులేసు యాదవ్ డిమాండ్



బద్వేలు పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 4 : బద్వేలులో ఎవిఆర్% స్కూల్లో ఆరో తరగతి చదువుతున్నటువంటి యువతిపై అసభ్యంగా ప్రవర్తించినటువంటి కంప్యూటర్ ఆపరేటర్ పెంచలయ్య మరియు ఎవిఆర్ స్కూల్ యాజమాన్యం పై ఫోక్సో యాక్ట్ కేసు నమోదు చేయాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. ఎం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప జిల్లా బద్వేల్ పట్టణంలో వున్నా ఎవిఆర్ విద్యాసంస్థల్లో చదువు తున్న 6వ తరగతి చదువు తున్న విద్యార్థి పై అసభ్యకరంగా అదే పాఠశాలలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ పెంచలయ్య ప్రవర్తించారని, వారం రోజుల క్రితం బద్వేల్ పట్టణంలో ఉన్నటువంటి లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో నాలుగో తరగతి విద్యార్థులపై ఆ పాఠశాలలో పనిచేస్తున్న అన్వర్ లైంగిక వేధింపుల ఘటన మరువక మునుపే మరో ఘటన చోటు చేసుకోవడం బాధాకరమన్నారు జిల్లా విద్యాశాఖ అధికారులు మామూళ్ల మత్తులో పడి విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటు న్నారని మండిపడ్డారు ఈ రెండు ఘటనల పైన విచారణ జరపాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు కాసుల కక్కుర్తి పడి ప్రభుత్వ నిబంధనలు ఏమాత్రం పాటించక పోయినా, జీవో నెంబర్ 1, 42 తుంగలోకి తొక్కి ఇష్టారాజ్యంగా వ్యాపారం చేయడమే కాకుండా, విద్యార్థినిల జీవితాలతో ఆడుకుంటున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అని జిల్లా విద్యాశాఖ అధికారులు సమాధానం చెప్పాలని, బద్వేల్ పట్టణంలో జరిగిన ఈ రెండు ఘటనలకు బాధ్యత వహిస్తూ ఎంఈఓ ను, డిప్యూటీ డిఈఓ లను సస్పెండ్ చేయాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డిఎం ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు.

## రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ చైర్మన్‌ను సన్మానించిన రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ గుమ్మిడిపూడి దశరదా చారి



శ్రీ కాళహస్తి, పెన్ పవర్ ప్రతినిధి, ఏప్రిల్ 4 : తిరుపతి పట్టణంలోని నరసింహ యాదవ్ గృహంలో వారిని కలిసి వారు రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ అయిన శు భ సందర్భంగా వారికి శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది .వారికి రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని జిల్లాలలోని యాదవులకు , అదే విధంగా ఇతర కార్పొరేషన్ల అభివృద్ధికి , బీసీలకు కూడా న్యాయం చేసే విధంగా చూడాల్సిందిగా కోరడమైంది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ ఆర్గనైజన్స్ సెక్రటరీ అయినటువంటి వజ్రం కిషోర్ బాబు మరియు తొట్టంబేడు మండలం తెలుగుదేశం పార్టీ టిఎన్టియుసి అధ్యక్షులు చింత గింజల సునీల్ పాల్గొనడం జరిగింది.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల ప్రవేశ పరీక్ష

**చిత్తూరు పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 04 :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధ్వర్యంలో చిత్తూరు జిల్లాలోని డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ గురుకుల విద్యాలయాలలో 2025-26 విద్యా సంవత్సరానికి 5వ తరగతి మరియు జూనియర్ ఇంటర్మీడియట్ (ఇంగ్లీష్ మాధ్యమములో) ప్రవేశమునకు పరీక్ష తేది 06.04.2025 నుండి 13.04.2025 కు మార్చడం జరిగిందని జిల్లా సమన్వయ అధికారి ఎం. ఇ. గీత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హాల్ టికెట్ లను ఈ నెల 01.04.2025 వ తేదీ నుండి వెబ్ సైట్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. 5వ తరగతికి 13.04.2025వ తారీఖున ఉ. 10 గంటల నుండి మ.12 గం. ల వరకు మరియు జూనియర్ ఇంటర్మీడియట్ కి మ.2 గంటల నుండి సా.4.30 గం.ల వరకు నిర్వహించబడునని, ఇతర సమాచారం కొరకు మీకు దగ్గరలో ఉన్న జిల్లా సమన్వయాధికారి లేదా సంబంధిత డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల ప్రధాన ఆచార్యులను సంప్రదించవలసినదిగా ఆ ప్రకటనలో కోరడం జరిగింది.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను

## జయప్రదం చేయండి : ఆర్డీఓ భవాని



**పలమనేరు పెన్ పవర్ ఏప్రిల్ 04 :** ఏప్రిల్ 07వ తేదీ సోమవారం చిత్తూరు జిల్లా కలెక్టర్ పాల్గొనే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ప్రజలు జయప్రదం చేయాలని పలమనేరు రెవెన్యూ డివిజన్ అధికారి భవాని కోరారు.శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ సోమవారం ఉదయం 10గంటల నుండి జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ ఆధ్వర్యంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం" నిర్వహించనున్నారని,ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కారం నిమిత్తము,రెవిన్యూ డివిజనల్ కార్యాలయం నందు ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమములో అన్ని శాఖల జిల్లా అధికారులు మరియు డివిజన్ స్థాయి అధికారులు కూడా హాజరు అవుతున్నారు. కావున పలమనేరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల ప్రజలు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## మౌనిక మదర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



**నాయుడుపేట, పెన్ పవర్ ప్రతినిధి, ఏప్రిల్ 4 :** నాయుడు పేట పట్టణంలో గురువారం ప్రారంభమైన శ్రీ హజరత్ అమీర్ షావలి గంధ మహోత్సవం నేపథ్యంలో శుక్రవారం మౌనిక మదర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈదారత్నశ్రీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పార్టీ గుర్తింపు కార్డుకు 5 లక్షల

## ఆరోగ్య భీమా గుర్తింపు కార్డుల పంపిణీ



**పెళ్లకూరు,పెన్ పవర్ ప్రతినిధి, ఏప్రిల్ 4 :** తెలుగుదేశం పార్టీ పాలనలోకి రావడంతో పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో పెళ్ళకూరు మండల పరిధిలో గత రెండు మాసాల క్రితం తెలుగుదేశం పార్టీ పెళ్ళకూరు మండలంలో ప్రతిష్టాత్మకంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎగువ చావాలి గ్రామపంచాయతీలో మండల ఐటిడిపి అధ్యక్షులు బడి కాల. శ్రీనివాస్ గౌడ్, నాయకులు గోల చంద్రశేఖర్, నల్ల బోయిన ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు అందరికీ సభ్యత్వ నమోదు చేయించడం జరిగింది. శుక్ర వారం ఎగువ చావాలి గ్రామంలోనే పార్టీ సభ్యత్వ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్డు పొందిన ప్రతి సభ్యునికి ప్రమాద బీమా సౌకర్యం ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించే విధంగా పార్టీ నాయకుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు లు ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయడం జరిగిందని కార్డు లబ్ధిదారులకు వివరించారు. గుర్తింపు కార్డు ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యకర్త లను అన్ని విధాల ఆదుకునేందుకు మేము ముందుంటామని భరోసా ఇచ్చారు.

జాతీయ స్థాయి సైన్స్ టాలెంట్ ఎగ్జామ్‌లో

## సత్తా చూపిన విక్రం నెక్స్ జెన్ స్కూల్



**శ్రీకాళహస్తి, పెన్ పవర్ ,ప్రతినిధి, ఏప్రిల్ 4 :** శ్రీకాళహస్తి పట్టణంలోని విక్రమ్ నెక్స్ట్ జెన్ ప్రైవేటు స్కూల్లో నిర్వహించిన. (ఎన్ఎస్‌టీఎస్ఈ) జాతీయ స్థాయి సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్,(యుఎల్ఎంఓ) యూనిఫైడ్ ఇంటర్నేషనల్ మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్‌లో ఉత్తీర్ణులైన 2వ తరగతి నుంచి 8వ తరగతి వరకు నిర్వహించిన వివిధ రకాల పరీక్షలలో విద్యార్థులు గోల్డ్ మెడల్ 23, క్యాష్ అవార్డు5, పుస్తక బహుమతి -6 ఇలా పలు అవార్డులు సొంతం చేసుకున్నారు .వీరిని స్కూల్ కరస్పాండెంట్ కే ముని లక్ష్మి అభినందిస్తూ విద్యార్థులతో ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉమాదేవి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లకు దరఖాస్తు చేసుకోవచ్చు

**పలమనేరు పెన్ పవర్ ఏప్రిల్ 04 :** సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లకు రైతులు దరఖాస్తు చేసుకోవచ్చు నని రూరల్ మండల వ్యవసాయశాఖ అధికారిణి సంధ్య సూచించారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబందించి వ్యవసాయ పనిముట్లు వ్యవసాయశాఖ నందు వ్యక్తిగత రైతులకు అందుబాటులో ఉన్నదన్నారు.ఈ పథకం క్రింద మండలానికి రూ.9 లక్షలు ఎస్.ఎమ్. ఏ.ఎమ్ (సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకానిజేషన్) బడ్జెట్ (ఎస్.సి -17శాతం, ఎస్టీ -8శాతం) క్రింద కేటాయించ బడిందన్నారు.దీని క్రింద స్ప్రేయర్లు, పనిముట్లు 50శాతం సబ్సిడీ లేదా ఎస్.ఎమ్.ఏ.ఎమ్. మార్గదర్శకాల్లో పేర్కొన్న గరిష్ట పరిమితికి లోబడి పొందవచ్చునన్నారు.ఇందులో ఎస్సీ,ఎస్టీ మహిళా,సన్న, చిన్నకారు రైతులు సైతం అర్హులుగా ఉన్నారని,గత 6 సంవత్సరాల్లో వ్యవసాయ యాంత్రీకరణ ఉపయోగించుకోని రైతులు మాత్రమే

సబ్సిడీకి అర్హులు అవుతారన్నారు. అలాగే ఈ పంటలో నమోదు చేయబడిన పట్టాదారు పాసుబుక్ కలిగిన రైతులు మాత్రమే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

**గంగవరం మండలం :** ప్రస్తుతం గంగవరం మండల వ్యవసాయ శాఖలో రైతులకు ఎస్.ఎమ్.ఏ.ఎమ్ (సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకానిజేషన్) పథకం క్రింద వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయని వాటి కోసం రైతులు దరఖాస్తు చేసుకోవచ్చునని మండల వ్యవసాయ అధికారిని హేమలత అన్నారు.ఇందులో సన్న,చిన్న కారు రైతులుదరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ట్రాక్టర్ డ్రాన్ ఇంప్లిమెంట్స్ క్రింద 6.64 లక్షల వరకు సబ్సిడీ ఉందని, స్ప్రేయర్లకు రూ1.58 లక్షల వరకు సబ్సిడీ అందుబాటులో ఉందని,పరికరాలు కావాల్సిన రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రం నందు సంప్రదించగలరని ఆమె కోరారు.

## విద్యార్థులకు ఉచితంగా న్యాయ సహాయం అందుతుంది



**పలమనేరు పెన్ పవర్ ఏప్రిల్ 04 :** విద్యార్థులకు ఉచితంగా న్యాయ సహాయం అందుతుందని బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎల్.భాస్కర్ అన్నారు.శుక్రవారం పట్టణంలోని కిండర్ కేర్ చైల్డ్రన్స్ పాఠశాలలో మండల న్యాయసేవా అధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి ఆదినారాయణ ఆదేశాల మేరకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఇందులో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యల్. భాస్కర్ ఇక్కడి పిల్లలకు ఉన్న హక్కుల గుర్చి,వారి ఆరోగ్యం గూర్చి,అందిస్తున్న భోజన,వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు న్యాయ పరంగా ఏదైనా సహాయం కావాలంటే ఉచితంగా అందిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది సయ్యద్ మొహిద్దీన్, స్కూల్ సిబ్బంది మరియు కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మూర్తికి సిపిఐ సన్మానం



**ధర్మవరం పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 4 :** పట్టణంలోని కోర్టులో గల న్యాయవాదులకు బార్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల్లో ప్రస్తుత లాయర్ డిఎల్ఎన్ మూర్తి ప్రధాన కార్య దర్శిగా ఎంపిక కావడం పట్ల సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు, సిపిఐ పట్టణ కార్యదర్శి రవికుమార్, సహాయ కార్యదర్శి రమణ, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సకల రాజా, శ్రీధర్ తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులుగా పనిచేస్తూ ఎన్నో విజయాలను చేకూర్చడం జరిగిందన్నారు. తదుపరి లా పూర్తి చేసుకొని కోర్టులో కూడా మంచి గుర్తింపు పొందడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. డి ఎల్ ఎన్ మూర్తి మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యలపై నిరంతరం పోరాటం జరిపి పరిష్కార దిశగా తాను కృషి చేస్తానని, పేద ప్రజలకు అండగా ఉండాలని తెలిపారు.

## ఘనంగా టిడిపి నేత పసల గంగా ప్రసాద్ జన్మదిన వేడుకలు



**నాయుడుపేట, పెన్ పవర్ ప్రతినిధి, ఏప్రిల్ 4 :** తెలుగుదేశం పార్టీ నేత, ప్రముఖ న్యాయవాది పసలగంగా ప్రసాద్ జన్మదిన వేడుకలు శుక్రవారం నాయుడుపేట పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా పసల గంగా ప్రసాద్ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం సూళ్లూరుపేట నియోజక వర్గం అధ్యక్షులు జువ్వలపాటి మస్తాన్, తెలుగుదేశం పార్టీ నాయకులు పలుకూరు ముత్యాలయ్య, జివిఆర్ నాయుడు,కందనూరు సంజయ్ కుమార్, పలువురు నాయకులు గంగా ప్రసాద్‌కు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి జన్మదిన శుభా కాంక్షలు తెలియజేశారు. ఆయన నిండు నూరేళ్లు నూరేళ్లు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో, ఆనందంగా జీవించాలని వారు ఆకాంక్షించారు.

ఎండ తీవ్రత, వడ గాలులకు

## ప్రజలకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు : డిఆర్ఓ నరసింహులు

**తిరుపతి, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 4 :** జిల్లాలో ఎండ తీవ్రత, వడగాలులకు ప్రజలు గురికాకుండా కార్యాచరణ ప్రణాళికలు చేపట్టాలి అని సంబంధిత అధికారులను డి ఆర్ ఓ నరసింహులు ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు హీట్ వేవ్స్ కు సంబంధించి చేపట్టవలసిన మందస్తు జాగ్రత్తలపై తాసిల్దార్ లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత జిల్లా అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ప్రజలు ఎండ తీవ్రత, వడ గాలులకు గురికాకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు చేపట్టాలి అని తెలిపారు. ఎండలు పెరుగుతున్నందు వలన ప్రతి ఒక్కరు వడదెబ్బ తగలకుండా తగినన్ని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఇంటిపట్టునే ఉండాలని అవసర నిమిత్తం బయటకు వెళ్ళినప్పుడు గొడుగు, టోపీ, తలపాగా రక్షణగా ధరించాలని అన్నారు. తెలుపు రంగు కాటన్ వస్త్రాలు ధరించడం మరియు కళ్లు రక్షణ కోసం సన్ గ్లాసెస్ లు ఉపయోగించాలని తెలిపారు. ఎండలో నుంచి ఇంటికి వచ్చిన వెంటనే ద్రవపదార్థాలు పండ్ల రసాలు, ఉప్పు కలిపిన మజ్జిగ, ఓఆర్ఎస్ వంటివి అధికంగా తీసుకోవాలని అన్నారు. నీరసం కళ్ళు తిరగడం, తల తిరుగుట వాంతులు ఇతర అనారోగ్య సమస్యలు ఉన్న ఎడల అటువంటివారిని చల్లటి ప్రదేశాల్లో ఉంచి తడిబట్టతో శరీరాన్ని బాగా తుడిచి ప్రథమ చికిత్స చేయాలని తెలిపారు. వడదెబ్బకు గురైన వారు సాధారణ స్థితికి రాని వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని తెలిపారు. అవసరమైన అన్ని ప్రదేశాలలో చలివేంద్రాలు, మజ్జిగ ఏర్పాటు చేయడం పంచాయతీరాజ్ శాఖ వారు చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిని సుశీల దేవి, జెడ్పీ డిప్యూటీ సి ఈ ఓ జుబేదా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బాలకృష్ణ నాయక్, జిల్లా అగ్నిమాపక అధికారి రమణయ్య, ఆర్డబ్ల్యూఎస్ అధికారి విజయ్ కుమార్, పశుసంవర్ధక శాఖ అధికారి రవికుమార్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి వసంత భాయి పాల్గొన్నారు.

## లైంగిక దాడులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి

ఏ.ఐ.ఎస్.బి, పి.ఎస్.యూ



**కడప పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ 4 :** ఏ.వీ.ఆర్, మరియు లిటిల్ ఫ్లవర్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని ఏ.ఐ.ఎస్.బి, పి.ఎస్.యూ. బద్వేలు పట్టణం లోని ఏ.వీ.ఆర్ స్కూల్లో 6వ తరగతి విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడిన కంప్యూటర్ ఆపరేటర్ పెంచలయ్య పై ఫోక్సో కేసు నమోదు చేసి పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని ఏ.ఐ.ఎస్.బి, పి.ఎస్.యూ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఏ.డి మునీర్ ఖాన్ ని కలిసి వారు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర కార్యదర్శి జాల జయవర్ధన్ గారు, పి.ఎస్.యూ రాష్ట్ర కార్యదర్శి కె. సుబ్బారాయుడు మాట్లాడుతూ బద్వేలు పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ లో విద్యార్థినిపై లైంఘిక దాడి జరిగి వారం గడవకముందే మరొక పాఠశాల ఏ.వీ.ఆర్ స్కూల్ లో 6వ తరగతి చదువుతున్న విద్యార్థినిలపై అదే స్కూల్ లో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న పెంచలయ్య లైంఘిక వేధింపులకు పాల్పడటం దారుణమన్నారు.

ప్రయివేట్ పాఠశాలలు సిబ్బందిని నియమించే క్రమంలో నిబంధనలు పాటించకుండా తక్కువ వేతనాలకు క్వాలిఫై లేని ఉపాధ్యాయులను నియమించుకుంటూ అక్రమాలకు పాల్పడుతున్నారని వారు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రయివేట్ పాఠశాలలు తక్కువ వేతనాలకోసం క్వాలిఫై కానీ వారిని ఉపాధ్యాయులుగా నియమించుకుంటూ పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ చెల్లించకుండా అక్రమాలకు పాల్పడుతు న్నారని వారు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సిబ్బందిని నియమించుకోవడం వల్లే ఇలాంటి లైంఘిక దాడులు జరుగుతున్నాయని వారు తెలిపారు. బద్వేలు లోని లిటిల్ ఫ్లవర్ స్కూల్, ఏ.వీ.ఆర్ స్కూల్ గుర్తింపును వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.బి జిల్లా కాన్వీనర్ సగిలి రాజేంద్ర ప్రసాద్,ఏ.ఐ.ఎస్.బి నాయకులు అఖిల్, సుమంత్ లు పాల్గొన్నారు.

## "అండర్ ట్రయల్ రివ్యూ కమిటీ మీటింగ్"




**కడప పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 4 :** గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా గౌరవ శ్రీమతి జి.శ్రీదేవి, చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు గౌరవ శ్రీ ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు న్యాయ సేవా సదన్ కడప నందు "అండర్ ట్రయల్ రివ్యూ కమిటీ మీటింగ్" నిర్వహిం చడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లా డుతూ బెయిల్స్, అప్పీళ్లు, ష్యూరిటీలు, నగదు సర్యూటీలు, సాధికార కమిటీ, చట్టపరమైన సహాయం డిఫెన్స్ కౌన్సెల్ సిస్టమ్స్, మొదలగు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎన్.హరిబాబు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్లు ఎమ్ శాంత, ఎం.వినయ్ కుమార్, ఎం చంద్రకాంతమ్మ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్లు పి.మనోహర్, ఎం సౌజన్య, ఎన్. నీలకంఠేశ్వర రెడ్డి, షేక్ అక్బర్ అలీ, ఏఎస్.రవితేజ, పి. ప్రవీణ్ కుమార్ మరియు పారా లీగల్ వాలంటరీలు పాల్గొన్నారు.

## మానవసేవే మాధవసేవ : కన్వీనర్ నామా ప్రసాద్



**ధర్మవరం పెన్ పవర్ ఏప్రిల్ 4 :** మానవులకు చేసే సేవ దైవ సేవతో సమానమని శ్రీ సత్య సాయి సేవా సమితి కన్వీనర్ నామా ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని 380 మంది రోగులకు, సహాయకులకు భోజనపు ప్యాకెట్లను, వాటర్ ప్యాకెట్లను వైద్య లు, సిస్టర్ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం నామా ప్రసాద్ మాట్లాడుతూ నేటి ఈ అన్నదాన సేవా కార్యక్రమానికి దాతలుగా కీర్తిశేషులు దాసరి తులుసమ్మా, వెంకటస్వామి వారు నిర్వహించడం పట్ల ఆ కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

దాతల సహాయ సహకారములతోనే ఇటువంటి సేవా కార్యక్రమాలను గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తు న్నామని, పుట్టపర్తి బాబా ఆశీస్సులతో భక్తాదులు కూడా పలు సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు వారి తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ మాధవి మాట్లాడుతూ శ్రీ సత్యసాయి సేవా సమితి చేస్తున్న ఇటువంటి సేవా కార్యక్రమాలు రోగులకు వరంలాగా మారాయి, ఎంతోమందికు స్ఫూర్తిని ఇస్తున్నాయని తెలిపారు. తదుపరి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, రోగులు తరఫున శ్రీ సత్య సాయి సేవా సమితి వారికి ప్రత్యేక

## మహిళల జీవన ప్రమాణాలను పెంపొందించడమే లక్ష్యం

**(3వ పేజీ తరువాయి)** జిల్లాలకు చెందిన పిడీలు, డిపిఎంలు, ఏపీఎం–ఎఫ్పిఓలు, ఎఫ్పిఓ బోర్డు డైరెక్టర్స్, ఏపీఎంలు– ఎంఎస్ లు పాల్గొనడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఫ్లిప్ కార్ట్ కార్పొరేట్ వ్యవహారాలు అసోసియేట్ డైరెక్టర్ గిరీష్ నాయర్ మాట్లాడుతూ దేశంలో ఫ్లిప్కార్ట్ సంస్థ 20 కోట్ల రూపాయల విలువ చేసే ఉత్పత్తులను రైతుల నుండి కొనుగోలు చేయడం జరిగిందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 6 కోట్ల రూపాయల విలువైన ఉత్పత్తులను ఎఫ్పిఓల నుంచి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. తమకు నాణ్యత చాలా ముఖ్యమని, ఎఫ్ఎస్ఎస్ఐ సూచించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఉత్పత్తులు ఉండాలన్నారు. మిల్లెట్స్, తదితర పంటలు తమ నిబంధనలకు అనుగుణంగా ఉంటే ఎఫ్పిఓల నుంచి కొనుగోలు చేస్తామన్నారు. ఫ్లిప్ కార్ట్ కిరాణా సోర్సింగ్ అసోసియేట్ డైరెక్టర్ ఉదయ్ రాయపరెడ్డి, ఫ్లిప్ కార్ట్ గ్రూప్ ప్రభుత్వ మరియు కార్పొరేట్ వ్యవహారాలు సీనియర్ మేనేజర్ డాక్టర్ డిపు థామస్ జాయ్ ఫ్లిప్కార్ట్ సంస్థ రైతుల నుంచి పంటలు ఎలా కొనుగోలు చేస్తారు, గ్రేడింగ్, నాణ్యత, తదితర అంశాల గురించి వివరించారు. ఇందులో భాగంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఎఫ్పిఓలు రైతులు పండించిన ధాన్యాల స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ బి.శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, డీఆర్డీఏ పిడి బి.ఈశ్వరయ్య, ఇతర జిల్లాల డీఆర్డీఏ పిడిలు నరసయ్య, ఆనంద్ నాయక్, శ్రీధర్ రెడ్డి, రమణారెడ్డి, ఫ్లిప్ కార్ట్ గ్రాసరి మేనేజర్ గిరిబాబు, సెర్ప్ అదనపు డైరెక్టర్ సరళ, సెర్ప్ అదనపు డైరెక్టర్ మహిత, డీఆర్డీఏ–వెలుగు డిపిఎం బి.గంగాధర్, జిల్లా సమాఖ్య సెక్రెటరీ, విఓఏలు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సముద్ర భద్రతా సమన్వయకర్తగా బిశ్వజిత్ దాస్ గుప్తా



**కడప పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 4 :** తూర్పు నావికాదళ కమాండ్ మాజీ కమాండర్– ఇన్–చీఫ్, వైస్ అడ్మిరల్ బిశ్వజిత్ దాస్ గుప్తా (రిటైర్డ్) కొత్త నేషనల్ మారిటైమ్ సెక్యూరిటీ కోఆర్డినేటర్గా నియమితులు అయ్యారు. ఇటీవల తన పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్న తొలి NMSC వైస్ అడ్మిరల్ G.అశోక్ కుమార్ స్థానంలో ఈయన నియమితులు అయ్యారు. అజిత్ దోవల్ నాయకత్వంలో NMSC సముద్ర భద్రతా విషయాలపై ప్రభుత్వానికి ప్రధాన సలహాదారుగా పనిచేస్తుంది.

## జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఇంటర్న్ షిప్ కార్యక్రమాలు



**పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ధర్మవరం ఏప్రిల్ 4 :** పట్టణంలోని జీవీఈ జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు వ్రాసిన విద్యార్థినీలకు వేసవి సెలవుల్లో భాగంగా ఇంటర్నెట్ షిప్ కార్యక్రమంలో భాగంగా సమగ్ర శిక్ష అభియాన్ వారి ఆధ్వర్యంలో పది రోజులు పాటు శిక్షణ నిర్వహిస్తున్నామని హెడ్మాస్టర్ సుమన, ఒకేషనల్ టీచర్లు కళ్యాణి అనూష లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తి విద్య కోర్సులు రెండు విభాగాలుగా ఉన్నాయని అందులో యాపిరల్ అండ్ మేడ్ అప్స్ అండ్ బ్యూటీ వెల్నెస్ అను వాటికి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇటువంటి కోర్సులు బాలికలకు తమ చదువు ముగించుకున్న తర్వాత జీవితంలో ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఇటువంటి కోర్సులు పట్ల విద్యార్థినీల తల్లిదండ్రులు కూడా తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## నేడే భారత ప్రధాన న్యాయమూర్తి రెండు రోజుల తిరుపతి జిల్లా పర్యటనకు రాక !

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్



**తిరుపతి/పెన్ పవర్/ఏప్రిల్ 4 :** భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా మరియు గౌరవ ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్ ఈనెల 5, 6 తేదీలలో రెండు రోజులు జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా ఈనెల 5న మధ్యాహ్నం 2 గంటలకు తిరుపతి విమానాశ్రయం చేరుకొని తిరుపతి నందు స్వల్ప విశ్రాంతి అనంతరం రాత్రి 8 గంటలకు తిరుమల చేరుకుని రాత్రి బస చేస్తారని, మరుసటి రోజు 06 వ తేదీ ఉదయం సుప్రభాత సేవలో తిరుమల శ్రీవారిని దర్శించుకుంటారని, మధ్యాహ్నం 2.35 గంటలకు రేణిగుంట విమానాశ్రయం నుండి ఢిల్లీ తిరుగు ప్రయాణం కానున్నారని వారు తెలిపారు. ఈ నేపథ్యంలో గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్ గారు ఈనెల 5న ఉదయం 10.10 గంటలకు తిరుపతి విమానాశ్రయం చేరుకుని రాత్రికి తిరుమలలో బస చేస్తారని, 06 వ తేదీ ఉదయం సుప్రభాత సేవలో తిరుమల శ్రీవారిని దర్శించుకుని తిరుగు ప్రయాణం కానున్నారని వారు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు ఎస్పీ హర్ష వర్ధన్ రాజు తో కలిసి కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం నందు అధికారులకు సూచిస్తూ ప్రోటోకాల్, బందోబస్తు, కాన్వాయ్ ఏర్పాట్లు అన్నీ పక్కాగా ఉండాలని అన్నారు.

## నీలకంఠేశ్వర స్వామి వారి ఆలయం నందు ఆరుద్ర వేడుకలు



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 4 :** ఊరందూరు గ్రామం నందు వెలసియున్న శ్రీ నీలకంఠేశ్వర స్వామి వారి ఆలయం నందు ఆరుద్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ వేడుకలకు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానము నుంచి స్వామి సోమ స్కంద మూర్తి మరియు జ్ఞానాంబికలు వెళ్లి రావడం జరిగింది ఆరుద్ర వేడుకలకు హాజరై స్వామి అమ్మవార్ల కృపా కటాక్షాలు ఎల్లవేళలా శ్రీ కాళహస్తి నియోజకవర్గం ప్రజలపై ఉండాలని కోరుకున్న శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి.

# భూ సేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి..!

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి




**కడప, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 4 :** జాతీయ రహదారుల విస్తరణ, సోలార్ పార్కుల ఏర్పాటు కోసం చేపట్టిన భూసేకరణ, అటవీ, పర్యావరణ అభ్యంతరాలు, లీగల్ క్లియరెన్స్ ప్రక్రియలను పెండింగ్ లేకుండా. త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారుల విస్తరణ కోసం చేపట్టిన భూ సేకరణ ప్రక్రియ పెండెన్సీపై.. శుక్రవారం కడప కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జేసీ అదితి సింగ్, డిఎఫ్ఓ వినీత్ కుమార్ లతో కలిసి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత తహశీలర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. దేశంలో రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయన్నారు. అందులో భాగంగా.. బెంగుళూరు–కడప–విజయవాడ జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి భూసేకరణ చేపట్టడం జరుగుతోందన్నారు.

ఈ ప్రక్రియలో ఎదురయ్యే ఫారెస్ట్, పర్యావరణ అభ్యంతరాలు, సవాళ్లు, కోర్టు కేసులు సంబంధిత అంశాలను దాదాపుగా అధిగమించామన్నారు. కాగా.. ఇంకా ఇంకనూ పెండింగ్ లోవున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లాలో జరుగుతున్న జాతీయ రహదారుల అభివృద్ధి పనులు, భూసేకరణ పనులకు సంబంధించి ఇప్పటికే రిలీజ్ చేసిన అవార్డు వివరాల గురించి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో.. జమ్మలమడుగు, పులివెందుల ఆర్డీవోలు సాయిశ్రీ, చిన్నయ్య, ఎన్ హెచ్ఏఐ ఎస్డీసి వెంకటపతి, పీడి అశోక్ కుమార్, డిప్యూటీ మేనేజర్లు వేణుగోపాల్, సుదర్శన్ కుమార్, ఆర్&బి నేషనల్ హైవే ఈఈ విజయ్ భాస్కర్ రెడ్డి, నెడ్ క్యాప్ జిల్లా అభివృద్ధి అధికారి ఎల్లారెడ్డి, వివిధ సోలార్ పవర్ ప్రాజెక్టుల ప్రనిధులు, ఫారెస్ట్, భూసేకరణ, రెవెన్యూ శాఖల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ ఆకస్మికంగా తనిఖీ






**నంద్యాల పెన్ పవర్ ఏప్రిల్ 4 :** నంద్యాల జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ మద్దూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ డాక్టర్ వెంకటరమణా మాట్లాడుతూ అందరూ కూడా సమయపాలన కచ్చితంగా పాటించాలి, లేనిచో చర్యలు తప్పవని తెలియజేశారు. ఓపి విభాగాన్ని క్షుణ్ణంగా పర్యవేక్షించారు. అలాగే కాన్పుల వార్డును పరిశీలించి వీలైనంతవరకు నార్మల్ డెలివ రీ అయ్యే విధంగా చూడాలన్నారు. మాతా శిశు సంరక్షణ గురించి కొనియాడారు.

జిల్లా మరియు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ మద్దూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులకు అందరికీ పలు సూచనలు తెలియజేశారు.

### సాయిబాబా ఆలయ అన్నదానానికి

# రిటైర్డ్ ఉపాధ్యాయులు సత్యనారాయణ విరాళం



**ధర్మవరం పెన్ పవర్ ఎయిర్టెల్ 4 :** పట్టణంలోని పుట్టపర్తి రోడ్డు సాయి నగర్ లో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా ఆలయములో ప్రతిరోజు నిత్య పూజలు, నిత్య అన్నదానం ను ఆలయంలో శ్రీ షిరిడి సాయిబాబా సేవా సమితి కమిటీ వారు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సేవా సమితి వారు నిర్వహిస్తున్న ఇటువంటి కార్యక్రమాలకు తనవంతుగా రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎలుగోటి సత్య నారాయణప్ప 3 లక్షల రూపాయలను నిత్య అన్నదానం చేయుట కొరకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా దాత సత్య నారాయణప్ప మాట్లాడుతూ భక్తి మార్గంలోనే సుఖవంతమైన సంతోషము, మనశ్శాంతి ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా సేవా సమితి వారు నిత్యం వందలాది మందికి అన్నదాన కార్యక్రమం చేయడం అది దైవ సేవతో సమానమని వారు తెలిపారు. తదుపరి దాత పేరిటన ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత వారిని సేవాసమితి కమిటీ వారు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వీరనారాయణ, కార్యదర్శి రామలింగయ్య, ఉపాధ్యక్షులు టిసి. నారాయణరెడ్డి, కోశాధికారి సూర్యనారాయణ, డైరెక్టర్ సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగును ప్రసాదించడమే రోటరీ క్లబ్ యొక్క ప్రధాన లక్ష్యం : అధ్యక్షుడు జయసింహ



**ధర్మవరం పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 4 :** పేదలకు కంటి వెలుగులు ప్రసాదించడమే రోటరీ క్లబ్ యొక్క ప్రధాన లక్ష్యము అని అధ్యక్షుడు జయసింహ, కార్యదర్శి నాగభూషణం, కోశాధికారి సుదర్శన్ గుప్తా, క్యాంపు చైర్మన్ పుట్లూరు రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని సాంస్కృతిక మండలి లో ఈనెల 13వ తేదీన నిర్వహించబడే ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం యొక్క కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు దాసరి నారాయణప్ప, జ్ఞాపకార్థం సతీమణి దాసరి బసమ్మ, కోడలు దాసరి లక్ష్మీదేవి, కుమారుడు దాసరి రామచంద్ర దాతృత్వంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరము రోటరీ క్లబ్, శంకర కంటి ఆసుపత్రి బెంగళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ – శ్రీ సత్యసాయి జిల్లా వారి సహకారంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల లో (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) ఉదయం 7:00 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించబడునని తెలిపారు. ఉచిత వైద్య శిబిషలతోపాటు ఆపరేషన్కు ఎంపికైన వారికి ఉచిత ఆపరేషన్లు, ఉచిత రవాణా, ఉచిత వశతి, ఉచిత భోజనం, ఉచితంగా అద్దాలను కూడా పంపిణీ చేస్తామని తెలిపారు. శిబిరానికి వచ్చువారు రేషన్ కార్డు లేదా ఓటర్ గుర్తింపు కార్డులలో ఏదైనా రెండు జిరాక్స్ కాపీలు మూడు ఫోటోలు తప్పకుండా తీసుకొని రావాలని తెలిపారు.

బిపి ,షుగర్ ఉన్నవారు పరీక్షలు నిర్వహించుకొని తగ్గించుకొని రావాలని తెలిపారు. కంటి నిపుణుల సలహాలతో కళ్ళలలో ఉచిత లెన్స్ కూడా అమర్చబడునని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని పట్టణ ,గ్రామీణ ప్రాంతాలలో గల కంటి సమస్య ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర రెడ్డి, సత్రశాల ప్రసన్నకుమార్, కొండయ్య, దాత దాసరి రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తిరుపతి గంగమ్మ విగ్రహ ప్రతిష్ట



**సదుం/పెన్ పవర్ /ఏప్రిల్4 :** సదుం పంచాయతీ బట్టువారిపల్లెలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ తిరుపతి గంగమ్మ ఆలయంలో శుక్రవారం తిరుపతి గంగమ్మవిగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా శుక్రవారం ఆలయంలో యాగ పూజ, కళా హెూమం నిర్వహించారు. అనంతరం ఉదయం ఎనిమిది నుంచీ 12 గంటల మధ్యలో అమ్మవారి విగ్రహానికి ప్రాణప్రతిష్ట చేశారు. అనంతరం మహా కుంభాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి మహాభిషేకం చేసి ప్రత్యేకంగా అలంకారం చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారాయణస్వామి, రమణమ్మ, పసుపులేటి వెంకటస్వామి, సుభద్రమ్మ, కండక్టర్ రమణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేరళ మంత్రిని కలిసిన జాయింట్ కలెక్టర్ డాక్టర్ నవ్య





**కర్నూలు పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 4 :** కర్నూల్ నగరము ఏపీ స్టేట్ గెస్ట్ హౌస్లో కేరళ రాష్ట్రానికి చెందిన ఆ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, వ్యవసాయ శాఖ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాయచోటి మదనపల్లి రోడ్డులో బైక్ పై స్టంట్ చేసిన ఇద్దరు యువకులపై కేసు నమోదు







**అన్నమయ్య పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 4 :** జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు.. నిన్నటి దినం సాయంత్రం రాయచోటి మదనపల్లి రోడ్డులో స్కూటీపై వేగంగా, నిర్లక్ష్యంగా స్టంట్ లు చేసిన ఇద్దరు యువకులపై కేసు నమోదు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగింది. మరియు డ్రైవింగ్ లేని యువకులకు బండిని ఇచ్చిన యజమానిని కూడా ముద్దాయిగా చేర్చడం జరిగింది. కావున ప్రజలందరికీ పోలీసు శాఖ తరపున విజ్ఞప్తి ఏమనగా.. తమ పిల్లలకు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఎవరూ కూడా ఎలాంటి బైక్స్ ఇవ్వకండి. వారు అతి వేగంగా ప్రయాణించి ఏదైనా జరిగిన ఎడల అది ఆ తల్లిదండ్రులకే బాధను కలిగిస్తుంది. దీనిని దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల జాగ్రత్త వహించవలసిందిగా, బాధ్యతగల తల్లిదండ్రులుగా, పిల్లల భద్రతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, రాయచోటి పట్టణ సీఐ, బి.వి.చలపతి ఓ ప్రకటనలో తెలియజేశారు.

## రేణిగుంట విమానాశ్రయంలో ప్రముఖుల పర్యటనల నేపథ్యంలో ఏర్పాట్లు, భద్రతపై ఎస్పీతో కలిసి సమీక్షించిన కలెక్టర్ వెంకటేశ్వర్


**తిరుపతి/పెన్ పవర్/ఏప్రిల్04 :** రేణిగుంట విమానాశ్రయం నందు ప్రముఖుల పర్యటనల నేపథ్యంలో చేపట్టాల్సిన పలు చర్యలపై మరియు విమానాశ్రయ పరిధిలో భద్రతా చర్యలపై తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్.ఎస్ జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజుతో కలిసి శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం నందు విమానాశ్రయ అధికారులు, రెవెన్యూ, పోలీస్, సిఐఎస్ఎఫ్ తదితర అధికారులతో సమీక్ష నిర్వహించి వీఐపీ లాంజ్, పార్కింగ్, సెక్యూరిటీ తదితర అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, ఎయిర్పోర్ట్ డైరెక్టర్ భూమినాథన్, సీఎస్ఓ రాజేంద్ర ప్రసాద్, సిఐఎస్ఎఫ్ అధికారి బహదూర్, అదనపు ఎస్పీ రవి మనోహరాచారి, ఆర్డీఓ శ్రీకాళహస్తి భాను ప్రకాష్ రెడ్డి, డిఎస్పీ శ్రీలత, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయంలో అగ్నిప్రమాదంపై విచారణకు ఆదేశం



**అమరావతి పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ 4 :** రాష్ట్ర సచివాలయంలోని 2వ బ్లాకులో జరిగిన అగ్నిప్రమాదంపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశించినట్లు హెూం మంత్రి అనిత తెలిపారు. బ్యాటరీ, యుపిఎస్ రూమ్ ఫైర్ అలారం లేకపోవడంపై ఆరా తీశారు. అన్ని బ్లాకుల్లో ఫైర్ అలారాలు తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. తెల్లవారు జామున జరిగిన ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని ప్రాథమికంగా గుర్తించామన్నారు. ఫైర్ ఆడిట్ చేయించాలని నిర్ణయించినట్లు చెప్పారు.

## పెట్లూరు దళిత గిరిజనులకు అండగా ఉంటా : జిల్లా కలెక్టర్




**తిరుపతి/పెన్ పవర్/ ఏప్రిల్ 04 :** వెంకటగిరి మండలం పెట్లూరు గ్రామంలోని సీతారాం ఏచూరి నగర్లో నివసిస్తున్న గిరిజనులకు దళితులకు అండగా ఉంటానని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ హామీ ఇచ్చారు. తమ మీద ఫారెస్ట్ అధికారులు చేస్తున్న దౌర్జన్యానికి నిరసనగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్కి అర్జీ సమర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతు సబ్ కలెక్టర్, డీఎఫ్ఓ ఫారెస్ట్ అధికారులను స్థలాల వద్దకు పంపి సమగ్ర విచారణ చేసి పట్టాలు మంజూరు చేస్తానని, ప్రభుత్వం కూడా ఇళ్ల స్థలాలు ఇవ్వమని, పేదలకు భూములు పంచమని ఆదేశాలు ఇచ్చి ఉన్నదని తెలిపారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా చూస్తానని తెలిపారు. అంతకుముందు జరిగిన ధర్నాను ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ పేదల మీద ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యం చేయడం రాజ్యాంగ వ్యతిరేకమని హద్దులు నిర్ణయించినప్పటికీ జోక్యం చేసుకోవడం చట్ట వ్యతిరేకమని తెలిపారు. అనేక సంవత్సరాల నుంచి దళితులు గిరిజనులు పోరాటం చేస్తున్నారని తెలిపారు.

## అంతరిక్ష కేంద్రానికి భారత వ్యోమగామి శుభాన్ను శుక్లా



**కడప పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 4 :** భారత వ్యోమగామి (డిసిగ్నేటెడ్) శుభాన్ను శుక్లా ఈ ఏడాది మేలో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)కు వెళ్లే అవకాశం ఉన్నట్లు నాసా తెలిపింది. ప్రస్తుతం భారత వైమానిక దళంలో అధికారిగా పని చేస్తున్న శుభాన్ను శుక్లా.. 1984లో వింగ్ కమాండర్ రాకేశ్ శర్మ తర్వాత అంతరిక్షం లోకి వెళ్లనున్న రెండో భారతీయుడిగా చరిత్రకెక్కనున్నాడు.


## గ్రామాల్లో అభివృద్ధి పండుగ : ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

**తిరుపతి జిల్లా/నారాయణవనం/పెన్ పవర్/ఏప్రిల్ 04 :** రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పడి పది నెలలు తిరగక ముందే గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు పండుగ వాతావరణంలో ప్రారంభమవుతున్నాయని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే నారాయణవనం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు భూమి పూజ, ప్రారంభోత్సవాలలో పాల్గొన్నారు.

ఉదయం 10 గంటలకు నారాయణవరం మండలంలోని ఎలకాటూరు రోడ్డు నుండి పాలమంగళం (దక్షిణం) ఎస్టీ కాలనీ వరకు నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డులో ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం బీసీ కాలనీ వాటర్ ట్యాంక్ వద్ద నూతనంగా నిర్మించిన పశువుల నీటి తొట్టె నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. 11 గంటలకు నారాయణవనం లోని వ్యవసాయ కార్యాలయం వద్ద రైతులకు వ్యవసాయ పనిముట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. అక్కడ నుండి నారాయణవనం బాలుర జడ్పీ హైస్కూల్ వద్దకు చేరుకొని నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను ఎమ్మెల్యే ప్రారంభించిపెట్టారు. మధ్యాహ్నం 12 గంటలకు నారాయణవనం సందు వీధి వద్ద నూతన బోరు మోటారు, మినీ ట్యాంక్‌ల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఆది మూలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా కనీవినీ ఎరగని రీతిలో గ్రామాల్లో అభివృద్ధి పనులు ఉవ్వెత్తున జరుగుతున్నాయని కొనియాడారు. ఇంతటి అభివృద్ధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వల్లే సాధ్యమని, ఆయన ప్రభుత్వంలో తాను ఎమ్మెల్యే గా ప్రజలకు సేవచేసే భాగ్యం కలగడం తన పూర్వజన్మ సుకృతమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్, ఎంపీపీ దివాకర్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




ముఖ్యమంత్రి పేరు ఎక్కడ.....?




నేడు డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి

## కర్నూలు చైల్డ్ వెల్ఫేర్ కమిటీను సందర్శించిన న్యాయమూర్తి



**కర్నూలు పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 4 :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి గారు ఈ రోజు అనగా 04-04-2025న కర్నూలు నందు గల చైల్డ్ వెల్ఫేర్ కమిటీని తనిఖీ చేశారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వారు పిల్లల సంరక్షణ మరియు రక్షణ కొరకు తీసుకుంటున్న చర్యలపై సమీక్షిం చారు. వదిలి వేయ భడిన పిల్లల పునరావాసం కోసం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లల కు సంభందించిన ఫిర్యాదులు మరియు కేసులను విచారించి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ జుబేదా బేగం, మెంబర్స్, న్యాయవాది లక్ష్మి నారాయణ ఆయా సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కార్పొరేషన్‌కు సంబంధించిన యూనిట్లను సకాలంలో గ్రౌండింగ్ చేపట్టేందుకు చర్యలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్





**అనంతపురం, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 04 :** బీసీ/ ఈడబ్ల్యూఎస్/ కాపు కార్పొరేషన్లకు సంబంధించిన యూనిట్లను సకాలంలో గ్రౌండింగ్ చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో బీసీ/ ఈడబ్ల్యూఎస్/ కాపు కార్పొరేషన్లకు సంబంధించిన యూనిట్ల గ్రౌండింగ్ పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే 11వ తేదీన నిర్వహించే మహాత్మ జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా బీసీ/ ఈడబ్ల్యూఎస్/ కాపు కార్పొరేషన్లకు సంబంధించిన యూనిట్లను గ్రౌండింగ్ చేయాలన్నారు. జిల్లాకు మొత్తం 1,728 యూనిట్ల లక్ష్యాన్ని కేటాయించగా, ఇప్పటివరకు జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోల నుంచి 1,571 యూనిట్లు బ్యాంకులకు పంపించడం జరిగిందన్నారు. మిగిలిన యూనిట్లను ఎంపీడీవోలు, కమిషనర్లతో ఫాలోఅప్ చేసి బ్యాంకులకు త్వరితగతిన పంపించాలన్నారు. కేటాయించిన గడువులోపు యూనిట్లు గ్రౌండింగ్ చేసేలా చూడాలని, ఎలాంటి పెండింగ్ లేకుండా కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. ఈనెల 7వ తేదీలోపు బ్యాంక్ మేనేజర్లు లబ్ధిదారులకు రెండు అకౌంట్లను ఓపెన్ చేయాలని, ఈ విషయమై మానిటర్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, ఎల్డిఎం బ్యాంకు డిఎల్డివో మానస శ్వేత, బ్యాంక్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# దళారుల దెబ్బకు ఏఈఓ బదిలీ...

### - వైసిపికి మద్దతు ఇస్తున్నట్లు ఆరోపణ



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 4 :** ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వరాలయంలో దళారుల హవా కొనసాగుతున్నట్లు పలుసార్లు కథనాలు వచ్చాయి. అయితే అధికారులు ఏమాత్రం పట్టించుకోలేదు. తమకు సంబంధం లేనట్లుగా వ్యవహరించారు. ఆ దళారుల వ్యవహారమే ఒక ఏఈఓ కొంపముంచింది. వైసీపీకి చెందిన దళారులను ప్రోత్సహిస్తున్నట్లు కూటమి నాయకులు ఆరోపించారు. అంతేగాకుండా ఒక ప్రజా ప్రతినిధికి కూడా ఫిర్యాదు చేశారు. దీనిపై ప్రజా ప్రతినిధి ఏఈఓపై గుర్రుమన్నారు. ప్రతిపక్షానికి చెందిన దళారులను ప్రోత్సహించడంపై మందలిం చారు. అంతేగాకుండా ఆయన్ను మరో విభాగానికి బదిలీ చేయాలని ఇఓను ఆదేశిం చారు. దీంతో దేవస్థానం ఏఈఓ బదిలీ జరిగింది. దీనిపై దేవస్థానం ఉ ద్యోగులు గుసగుసలాడుతున్నారు. "కరవమంటే కప్పకు కోపం విడవమంటే పాముకు కోపం" అనే విధంగా ఉందని, అటువంటి వాతావరణంలో పని చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## దీపం 2 పథకంలో తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు





**తిరుపతి పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 4 :** దీపం-2 శుక్రవారం రాత్రి తిరుపతి శాసనసభ్యులు అరణి శ్రీనివాసులు,రైల్వే కోడూరు శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ శ్రీధర్, చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ లతో కలిసి స్థానిక తిరుపతి పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయలు వీధిలో ఉన్న చిన్న ఈశ్వరమ్మకు దీపం 2 పథకము ద్వారా ఉచిత గ్యాస్ పంపిణీ చేసి అనంతరం మీడియాతో మాట్లాడుతున్న రాష్ట్ర పౌరసరఫల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్.

## జిల్లా మినరల్ ఫండ్స్‌కు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 04 :** జిల్లా మినరల్ ఫండ్స్ కు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో డిస్ట్రిక్ మినరల్ ఫండ్స్ కు సంబంధించిన మేనేజ్మెంట్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని జిల్లా మినరల్ ఫండ్స్ కింద చేపట్టే పనులకు సంబంధించిన ప్రతిపాదనలను తయారు చేయాలన్నారు. ఈనెల 8వ తేదీన ఎంపీలు, జిల్లా ఎమ్మెల్యేలతో అనంతపురం కలెక్టరేట్లో గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలోపు ప్రతిపాదనలన్నీ సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, తాడిపత్రి ఏడి ఓబుల్ రెడ్డి, మైన్స్ ఏజి ఆదినారాయణ, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, జెడ్పి సీఈఓ రామచంద్రారెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథ్ రెడ్డి, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస యాదవ్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అబ్జర్వేషన్ హోమ్ పర్ బాయ్స్ తనిఖీ చేసిన న్యాయమూర్తి





**కర్నూలు పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 4 :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి శుక్రవారం కర్నూలు నందు గల అబ్జర్వేషన్ హోమ్ పర్ బాయ్స్ ను తనిఖీ చేశారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించి అక్కడ ఉన్న ఇద్దరు పిల్లలను అడిగి వారికి న్యాయ వాది లేకుంటే ఉచిత న్యాయ వాదిని నియమిస్తామని తెలిపారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గారు చట్టంతో వివేదించబడిన బాలలకు సంబందించిన చట్టాలను, ఉచిత న్యాయ సహాయమును గురించి తెలియజేశారు. పిల్లలు లీగల్ సర్వీసెస్ ఆక్ట్ 1987 ద్వారా ఉచిత న్యాయ సహాయంను పొందుటకు అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్యూవినైల్ మేజిస్ట్రేట్ అపర్ణ, మెంబర్స్ మాధవి, సునీత,న్యాయవాది లక్ష్మి నారాయణ, అబ్జర్వేషన్ హోమ్ సూపరింటెండెంట్ హుస్సేన్ బాష ఆయా సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రాపవుట్స్ లేకుండా చూడాలి : జిల్లా కలెక్టర్ ఆదేశం





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 04 :** బడి వయస్సు పిల్లలందరూ బడిలో ఉండేలా, వారిలో రక్తహీనత లేకుండా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టరు ఏ. తమీమ్ అన్సారియా అధికారులకు స్పష్టం చేశారు. శుక్రవారం ఆమె అధ్యతన జిల్లా స్థాయి బంగారు బాల్యం కమిటీ సమావేశం జరిగినది. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ నెలలో పాఠశాలలు ముగుస్తున్నందున పిల్లలందరూ వేసవి సెలవుల అనంతరం తిరిగి వచ్చేలా ప్రత్యేకంగా దృష్టి సారించాలని కలెక్టరు దిశా నిర్దేశం చేశారు. డ్రాపవుట్స్ లేకుండా చూడాలని ఆదేశించారు. ఎవరైనా పిల్లలు బడి మానేస్తే అందుకు కారణాలను కూడా నిర్దిష్టంగా పరిశీలించాలన్నారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో అవసరమైన టాయిలెట్లు, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలను పూర్తి స్థాయిలో కల్పించాలని ఆదేశించారు. ఈ నెల 5వ తేదీ నుంచి 25వ తేదీ వరకు 7వ విడత పోషణ్ పక్వాడ కార్యక్రమం ఉన్నందున పిల్లలలో పోషకాహార లోపాన్ని నివారించడం పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె చెప్పారు. కిశోరి బాలికల ఆరోగ్యం, ఆహారం, జీవన శైలి వ్యక్తిగత పరిశుభ్రత పైన ప్రత్యేక అవగాహన కల్పించాలని కలెక్టరు ఆదేశించారు. పాఠశాలలో అయితే ఈ దిశగా అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా మహిళా టీచర్లను గుర్తించాలని చెప్పారు. డ్రాపవుట్ పిల్లలు ఉన్నట్లయితే దానికి ఆయా విషయాలలో అవగాహన కల్పించేలా ప్రత్యేక మెంటార్లను గుర్తించాలన్నారు. రక్తహీనత లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆధార్ కార్డు లేని చిన్న పిల్లలకు సత్వరమే వాటిని జారీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. బంగారు బాల్యం సాధన దిశగా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టరు ఆదేశించారు. బంగారు బాల్యం కార్యక్రమానికి అవార్డు వచ్చినందుకు కమిటీ సభ్యులు ఈ సందర్భంగా కలెక్టరును సన్మానించారు. ఈ సమావేశం లో ఐసిడిఎస్ పిడి హేనా సుజన్, ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, డిఎంహెచ్ఓ వేంకటేశ్వర్లు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, బిసీ సంక్షేమ అధికారి అంజల, గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి, మైనారిటీ సంక్షేమ అధికారి పార్ధసారధి, దివ్యాంగ సంక్షేమ సహాయ సంచాలకులు అర్చన, డిఇఓ కిరణ్ కుమార్, డీపీఓ వెంకట నాయుడు, జడ్పీ సిఇఓ చిరంజీవి, కార్మిక శాఖ డిప్యూటి కమిషనర్ గాయత్రి దేవి,డిసిహెచ్ఎస్ సూరిబాబు, స్టెప్ సి.ఈ.ఓ శ్రీమన్నారాయణ, డీఆర్డీఏ పిడి నారాయణ, డిసిపిఓ దినేష్ కుమార్, బిఐడి సైమన్ విక్టర్, బంగారు బాల్యం నోడల్ అధికారి వెంకటేశ్వరరావు, సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఆర్. సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నాదెండ్ల మనోహర్‌కు స్వాగతం పలికిన... శ్రీకాళహస్తి ఇంఛార్జి వినుత కోటా



**శ్రీకాళహస్తి/పెన్ పవర్/ఏప్రిల్ 4 :** ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి, జనసేన పార్టీ పి.ఏ.సి చైర్మన్ నాదెండ్ల మనోహర్ కి రేణిగుంట విమానాశ్రయం టెర్మినల్ వద్ద శ్రీకాళహస్తి జనసేన పార్టీ ఇంచార్జ్ వినతకోటవారికి ఘన స్వాగతం పలికి, రైతులు ఎడ్ల బండి పైన ధాన్యం బస్తాలతో ఉన్న జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కావలి శివకుమార్, భాగ్య లక్ష్మి, చిన్నతోటి నాగరాజు, నితీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాటరీలో షార్ట్ సర్క్యూట్.. ఇన్నోవా ఫైర్... భక్తులు సేఫ్...



**నంద్యాల పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 4 :** శ్రీశైలం నల్లమల ఘాట్ రోడ్డులో మంటల్లో కారు దగ్ధం.. గుంటూరుకు చెందిన భక్తులు ఇన్నోవా కారులో శ్రీశైలం వెళ్తుండగా చిన్నారుట్ల సమీపంలో ఘటన.. కారు బ్యాటరీలో షార్ట్‌సర్క్యూట్‌తో చెలరేగిన మంటలు.. అప్రమత్తమై వెంటనే కారులో నుంచి భక్తులు కిందికి దిగిపోవడంతో తప్పినముప్పు.. మంటల్లో పూర్తిగా కారు దగ్ధమయ్యింది.

# జిల్లా జైలు, మహిళా జైలు తనిఖీ





**కర్నూలు పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 4 :** శుక్రవారం బి. లీలా వెంకట శేషాద్రి, కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాది కార సంస్థ, కర్నూల్ పురుషుల కేంద్ర కారాగారము మరియు మహిళ కారాగారామును తనిఖీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా జడ్జి గారు జైలు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ను తనిఖీ చేసి "జైలు ఖైదీలకు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్స్" గురించి వివరించారు. ఇందులో ఒక అడ్వకేట్, ఒక ప్యారా లీగల్ వాలంటీర్ ఉంటారని, వారు ఖైదీలకు న్యాయ సహాయాలు అందిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా జైలు లలో ఉన్న ఖైదీలు సత్ప్రవర్తనతో శిక్షను పూర్తి చేయాలని కోరారు.ఖైధి లకు ఎవరికైనా న్యాయవాదులు లేకుంటే ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. 70 ఏళ్ళు వయస్సు పై బడిన ఖైధిలకు, అనారోగ్యంతో బాధ పడే వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తా మని త్వరగా బెయిల్ మంజూరు అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. వారిని ఖైధి లకు అందించే ఆహారాన్ని,రేషన్ ను వారి ఆరోగ్యం గురించి తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. ఖైధి లను కోర్ట్ వాయిదా లకు కచ్చితంగా హాజరు చెయ్యాలని ఆదేశించారు.ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కర్నూలు వారిని సంప్రదించవచ్చును అన్నారు, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది.కొందరు ఖైదిలు బెయిల్ మంజురైనా జామిను దారులు లేక జైలు లో ఉన్నామని జడ్జి గారికి తెలుపగ వారి కేసులను విచారించి బెయిల్ మంజురుకొరకు తగిన చర్యలు తీసుకొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు, లాయర్ శివరాం మరియు ఖైదీలు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు : జిల్లా కలెక్టర్



**అనంతపురం పెన్ పవర్ ఏప్రిల్ 4 :** శ్రీ డా. బాబు జగ్జీవన్ రామ్ గారి 118వ జయంతి వేడుకలు 05.04.2025వ తేదీన చర్చి, సప్తగిరి సర్కిల్, అనంతపురము ఎదురుగా ఉన్న విగ్రహము వద్ద ఉదయం 9.30 నిమిషములకు గౌరవ జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు మరియు ఇతర అధికారులచే పూల మాలాంకరణతో కార్యక్రమం మొదలు పెట్టబడును. తర్వాత 10.30 గంటలకు జిల్లా పరిషత్ మీటింగ్ హాలు నందు సమావేశము నిర్వహించబడును. కనుక జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల సంఘాల నాయకులు, జిల్లా ఎస్.సి., ఎస్.టి. విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటి సభ్యులు మరియు జిల్లా ప్రజలు హాజరై డా. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను జయప్రదం చేయవలసినదిగా కోరారు.

# సజ్జలకు ఏమైంది...



**నెల్లూరు ఏప్రిల్ 4 పెన్ పవర్:** వైసీపీ కీలక నేత, పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి కొన్నాళ్లుగా తెరపైకి రావడంలేదు. నిన్న జరిగిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల మీటింగ్ లో కూడా సజ్జల లేరు. వైసీపీలో సహజంగా ఇలాంటి మీటింగ్ లను ఏర్పాటు చేసేది, నిర్వహించేది కూడా ఆయనే, కానీ తాడేపల్లిలో జరిగిన ఈ మీటింగ్ కి ఆయన హాజరు కాలేదు. కొన్నాళ్లుగా అస్సలు తాడేపల్లిలో జరిగే సమావేశాల్లో, బయట జగన్ పాల్గొనే కార్యక్రమాల్లో కూడా సజ్జల కనపడ్డం లేదు. అసలు సజ్జల ఎక్కడున్నారు, పార్టీ కార్యక్రమాలకు ఎందుకు హాజరు కావడంలేదు..వైసీపీ ఓడిపోయిన తర్వాత సజ్జలపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఆయన వల్లే పార్టీ ఓడిపోయిందని ఓ వర్గం విమర్శలు చేసింది. అయితే జగన్ ఈ మాటల్ని పట్టించుకోలేదు సరికదా సజ్జల ప్రయారిటీని ఆయన ఏమాత్రం తగ్గించలేదు. పార్టీ ఓడిపోయిన తర్వాత జరిగిన నిరసనలు, పార్టీ మీటింగ్ లలో కూడా సజ్జల కీలకంగా వ్యవహరించారు. దీంతో ఆయనను వేలెత్తి చూపించేవారు తర్వాతి కాలంలో సైలెంట్ అయ్యారు. ఇక సజ్జల తనయుడు భార్గవ్ రెడ్డికి పార్టీ సోషల్ మీడియా వింగ్ ని పూర్తిగా అప్పగించేయడం కూడా చాలామందికి ఇష్టం లేనట్టుగా ఉంది. ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టుగా చూపించి, జగన్ ని భ్రమల్లో పెట్టి వాస్తవాలు తెలియకుండా చేసి పార్టీకి నష్టం జరిగేలా చేశారంటూ సోషల్ మీడియా వింగ్ పై కూడా విమర్శలు వచ్చాయి. కానీ జగన్ పట్టించుకోలేదు. ఆ తర్వాత పోసాని అరెస్ట్, విచారణలో ఆయన చెప్పిన విషయాలు కొన్ని సజ్జలకు వ్యతిరేకంగా ఉన్నాయి. పార్టీ వీడిన సీనియర్ నాయకుడు విజయసాయిరెడ్డి కూడా జగన్ చుట్టూ కోటరీ ఉందని చేసిన ఆరోపణలు కూడా వైరల్ గా మారాయి. ఆ తర్వాతే సజ్జల పార్టీ వ్యవహారాలకు కాస్త దూరం జరిగినట్టు తెలుస్తోంది. పార్టీ తరపున వాయిస్ వినిపించే ఆయన కొన్నాళ్లుగా మీడియా ముందుకు రావడం లేదు. పార్టీ కార్యక్రమాల్లో కూడా కనపడ్డం లేదు. నిజంగానే జగన్ ఆయన్ను దూరం పెట్టారా లేదా అనేది తేలాల్సి ఉంది.ఒకవేళ తనకు తానే సజ్జల, జగన్ కి దూరంగా ఉన్నారా అనేది కూడా తేలాల్సి ఉంది. సహజంగా ఒక పార్టీలో ఇలాంటి ఆరోపణలు వస్తే.. కొన్నాళ్లు సదరు వ్యక్తి పార్టీకి దూరంగా ఉన్నట్టు సీన్ క్రియేట్ చేస్తారు. ప్రస్తుతం వైసీపీలో కూడా అదే జరుగుతోందా అనేది తేలాల్సి ఉంది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడ జగన్ ని అంటిపెట్టుకుని ఉన్న సజ్జల, 2024 ఓటమి తర్వాత కూడా కొన్నాళ్లు పార్టీ వ్యవహారాల్లో చురుగ్గా ఉన్నారు. సడన్ గా ఇప్పుడు సైలెంట్ అవ్వడం వెనక ఏదో జరుగుతోందనే అనుమానం ఉంది. పరిస్థితులన్నీ చక్కబడిన తర్వాత ఆయన ఎంట్రీ ఇస్తారేమో తెలియాలి.కీలకమైన నేత కొన్నిరోజులుగా కనపడ్డం లేదు. సోషల్ మీడియాలో ఆయనపై వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై పార్టీ నేతలెవరూ స్పందించకపోవడం విశేషం. ఉద్దేశపూర్వకంగానే వారు స్పందించడంలేదా, లేక వారికి కూడా సరైన సమాచారం లేదా అనేది తేలాల్సి ఉంది. గతంలో పార్టీ చేపట్టే కార్యకలాపాలు, నిరసనలు, ప్రెస్ మీట్లలో మాట్లాడాల్సిన అంశాలు.. ఇలాంటివన్నీ సజ్జల నుంచే బయటకు వచ్చేవి. కానీ ఇప్పుడాయన లేకపోయినా నేతలు మీడియా ముందుకొస్తున్నారు. మరి ఈ ఆదేశాలు ఇచ్చేది ఎవరు, ఎవరి డైరక్షన్లో ఇవన్నీ జరుగుతున్నాయి. నేరుగా జగన్ నేతలతో మాట్లాడే అవకాశం లేదు. కార్యక్రమాల గురించి కబురందించడానికి, వాటిని సమన్వయ పరచడానికి కీలక నేత ఒకరు ఉండాలి. సజ్జల లేనప్పుడు ఆ పని ఎవరు చేస్తున్నారు..? ఇవన్నీ ఎలా జరుగుతున్నాయి..? మరికొన్నిరోజులాగితే స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# కొలిక్కి వస్తున్న పాస్టర్ ప్రవీణ్ కేసు

**రాజమండ్రి ఏప్రిల్ 4, పెన్ పవర్:** పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై దర్యాప్తు ఓ కొలిక్కి వచ్చింది కానీ, ఇంకా పూర్తి కాలేదు. అది కేవలం ప్రమాదమా, లేక ఆయన మరణానికి ఇంకేదైనా కారణం ఉందా అనే విషయంలో పోలీసులు ఫైనల్ జడ్జిమెంట్ ఇవ్వలేదు. ఈలోగా రకరకాల వీడియోలు మీడియాలో, సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. సీసీ టీవీ ఫుటేజీలు, ట్రాఫిక్ కానిస్టేబుల్ చెప్పిన మాటలు, టీస్టాల్ ఓనర్ చెబుతున్న మాటలు.. ఇలా ఇవన్నీ క్రోడీకరించి చూస్తే అది కేవలం ప్రమాదమే అనే విధంగా ఈ కేసుకి ఓ ముగింపు వచ్చే అవకాశం ఉంది.సీసీ కెమెరాల ఫుటేజీలను కూడా కొంతమంది నమ్మడం లేదు. అదే సమయంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ చెప్పిన మాటల్ని కూడా కేఏపాల్ వంటి వారు నమ్మడం లేదు. ఒకవేళ ట్రాఫిక్ కానిస్టేబుల్ చెప్పిందే నిజమైతే, పాస్టర్ ప్రవీణ్ మద్యం మత్తులో ఉండి ఉంటే, ఆయన్ను అప్పుడే అరెస్ట్ చేసి ఉండాలి కదా అనేది పాల్ ప్రశ్న. డ్రంక్ అండ్ డ్రైవ్ అనేది నేరం కాబట్టి.. ఆయనను అరెస్ట్ చేసి ఉండాలని, బండి నడిపేందుకు అనుమతించకుడా ఉండాల్సిందని అంటున్నారు పాల్. ఒకవేళ అప్పుడే ప్రవీణ్ ని ట్రాఫిక్ కానిస్టేబుల్ వారించి ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదు కదా అని అంటున్నారు పాల్. అది యాక్సిడెంట్ కాదు, ముమ్మాటికీ హత్యేనంటున్నారు పాల్.ప్రవీణ్ పగడాల మృతి విషయంలో నిజాలన్నీ బయటకు రావాలని డిమాండ్ చేస్తున్నారు కేఏపాల్. తాను సుప్రీంకోర్టులో కేసు వేస్తానంటున్నారాయన. ఏపీ హైకోర్టుకి వెళ్తానని, ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టులో ఈ విషయాన్ని రెయిజ్ చేస్తానని, సీబీఐ నుంచి ఎఫ్బీఐ దాకా విచారణ కోరతానని అంటున్నారు. తాను ఇవన్నీ చేయకముందే ఏపీ పోలీసులు నిజా నిజాలు బయటపెట్టాలంటున్నారు. ప్రవీణ్ సొంత సోదరి చెప్పిన మాటలు కాకుండా, ఎవరో ట్రాఫిక్ ఎస్సై చెబితే అతను ప్రవీణ్ పగడాల అని నమ్మేస్తారా అని ప్రశ్నిస్తున్నారు పాల్.ఎన్ని సీసీ టీవీ ఫుటేజీలు వచ్చినా నమ్మేది లేదని అంటున్నారు మాజీ ఎంపీ హర్షకుమార్. హర్షకుమార్ ఆరోపణలపై ఇప్పటికే ఓసారి ఏపీ పోలీసులు వివరణ కోరారు. ఆయన ఆరోపణలకు ఆధారాలుంటే చూపాలన్నారు. సీసీ టీవీ ఫుటేజీ బయటకు వచ్చాక ఆందోళన చేస్తున్న చాలామంది వెనక్కు తగ్గారు. కానీ హర్ష కుమార్ మాత్రం ఆ సీసీ టీవీ ఫుటేజీలు అన్నీ ఫేక్ అని అన్నారు. కావాలనే ఈ కేసుని తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు.అయితే ప్రవీణ్ భార్య, ఆయన సోదరుడు మాత్రం ఈ కేసు విషయంలో బయట వ్యక్తుల ఇన్వెస్టిగేషన్ ఇక ఆపేయాలని సూచించారు. ప్రవీణ్ మరణాన్ని కొందరు తమ సొంత ప్రయోజనాలకోసం ఉపయోగించుకోవాలని చూస్తున్నారని అన్నారు. అలాంటి పనులు ఆపేయాలని కోరారు.ఇప్పటి వరకు విడుదలైన సీసీ టీవీ ఫుటేజీలన్నిటిలో ప్రవీణ్ కుమార్ మాస్క్ తోనే ఉన్నారు. ఆయన్ను చూసిన వారు కూడా మాస్క్ ఉండగా చూశారు కానీ, మాస్క్ లేకుండా ఆయన ముమ్మాటికీ ప్రవీణే అని చెప్పేవారు లేరు. పోనీ వైన్ షాప్ లో ఉన్న వీడియోలు ఫేక్ అనుకుందాం. కానీ ఆయన లారీని ఢీకొని కిందపడిపోయిన వీడియోని ఎవరూ రీక్రియేట్ చేయలేరు కదా. అలా చేస్తే వారి ప్రాణాలకే ముప్పు కదా. సో ఆ వీడియోలను మార్ఫింగ్ అని అంత తేలిగ్గా కొట్టిపారేయలేం. ఈ సంఘటనపై మరోసారి ఏపీ పోలీసులు క్లారిటీ ఇచ్చే వరకు ఈ వాద ప్రతివాదాలు జరుగుతూనే ఉంటాయి.

కోదాడలో 650, బెజవాడలో 872, ఏలూరులో 350 ఫోన్ పే

పాస్టర్ ప్రవీణ్ పగడాల కేసులో పోలీసులు చిక్కుముడులు విప్పుతున్నారు. ఈ కేసులో పక్కా సాక్ష్యాలతోనే మీడియా ముందుకు వస్తున్న ఏపీ పోలీసులు.. అతను హైదరాబాద్ నుంచి బయల్దేరిన దగ్గరి నుంచి మరణించే వరకు ఎక్కడెక్కడ ఆగాడు అనే విషయాలు అన్నిటికి సమాధానాలను సీసీ కెమెరా ఫుటేజ్ తో చెప్పేస్తున్నారు. విజయవాడలో ప్రవీణ్ 4 గంటల సేపు ఆగిన విషయాన్ని బయటపెట్టిన పోలీసులు.. అతను ఎక్కడ ఉన్నాడు అనే విషయాలను ఫోటోలు, వీడియోలతో సహా చూపించారు.రాజమహేంద్రవరం చేరుకోవడానికి ముందు ప్రవీణ్ విజయవాడలో ఆగాడని ఏలూరు రేంజ్ ఐజీ అశోక్‌కుమార్ వెల్లడించిన తర్వాత.. దానిపై పోలీసులు సాంకేతిక ఆధారాలను బయటకు తీసే ప్రయత్నం చేసారు. సీసీ కెమెరాల ఫుటేజీ ద్వారా ప్రవీణ్ ప్రతి కదలికను పోలీసులు బయటపెట్టారు. విజయవాడ, రాజమహేంద్రవరం పోలీసులు మొత్తం 300 కెమెరాల ఫుటేజీలను పరిశీలించారు.అతను విజయవాడలో మద్యం కొన్నాడు అని గుర్తించారు. అంతకంటే ముందే కోదాడలో మద్యం కొన్నట్టు తేల్చేసారు. ఈ నెల 24న ఉదయం 11 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరాడు. అదేరోజు మధ్యాహ్నం సమయంలో కోదాడలోని మద్యం దుకాణంలో రూ.650తో మద్యం సీసా కొనుగోలు చేసి, ఫోన్‌పే ద్వారా చెల్లించాడు అని సాక్ష్యాలను సేకరించారు. ఇక ఏపీలోకి అడుగు పెట్టడానికంటే ముందే అతను మద్యం తాగినట్టు గుర్తించారు. ఆయన ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల-పరిటాల మధ్య అదుపుతప్పి పడిపోవడంతో బుల్లెట్ హెడ్‌లైట్ పగిలింది. అలాగే బండికి ఉన్న బంపర్ కూడా వంగింది. ప్రవీణ్ చేతులకు కూడా గాయాలయ్యాయి.ఆ తర్వాత విజయవాడ రూరల్ గొల్లపూడిలో పెట్రోల్ బంకులో పెట్రోల్ పోయిన్చుకున్నాడు. అప్పటికే అతను మాట్లాడలేని పరిస్థితిలో.. ఉండి అక్కడి సిబ్బందికి సైగలు చేసాడు. ఈ విషయాన్ని బంకు సిబ్బంది పోలీసులకు తెలిపారు. అతను 8 వేళ్ళు చూపించగా? రూ.800కు పోయమంటారా అని సిబ్బంది మళ్లీ అడగగా.. కాదు అని తల ఊపాడు. ఎనిమిది లీటర్లు పోయమంటారా అంటే అడిగితే అవునని సంకేతం ఇస్తూ తల పైకి, కిందకు ఊపారట. దీనికి సంబంధించిన డబ్బులను కూడా అతను రూ.872 ఫోన్ పే చేశాడు.అక్కడికి వచ్చే సమయానికే అతని చేతులకు గాయాలు ఉన్నాయని.. బుల్లెట్ హెడ్‌లైడ్ ఊడిపోయి ఉందని బంకు సిబ్బంది పోలీసులకు తెలిపారు. పెట్రోల్ బంకు సీసీ కెమెరాల ఫుటేజీని పెట్రోల్ బంక్ నుంచి పోలీసులు స్వాధీనం చేసుకుని విచారించారు. ఆ తర్వాత ఆయన జాతీయ రహదారిపై దుర్గగుడి ఫ్లై ఓవర్, రాజీవ్‌గాంధీ పార్కు, పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ మీదుగా బెంజిసర్కిల్ రెండో ఫ్లైఓవర్ ఎక్కి మహానాడు జంక్షన్‌కు చేరుకున్నాడు ప్రవీణ్. ఆ మార్గంలోని అన్ని సీసీ కెమెరాల్లో ప్రవీణ్ బుల్లెట్‌పై వెళ్తున్న దృశ్యాలు పోలీసులకు కనిపించాయి. మహానాడు కూడలి దాటాక రామవరప్పాడు రింగ్ వస్తుంది.ఇక్కడ సీసీ కెమెరాలను పరిశీలించిన పోలీసులకు ప్రవీణ్ కనిపించలేదు. దీనితో ఈ సమయంలో ఏదో జరిగిందని అనుమానించిన పోలీసులు.. రామవరప్పాడు రింగ్‌కు పది మీటర్ల దూరంలోనే వోక్స్ వ్యాగన్ షోరూమ్‌కు ఎదురుగా జాతీయ రహదారిపై బుల్లెట్‌పై నుంచి ఆయన పడిపోగా అక్కడ ఉన్న ఆటో డ్రైవర్లు అతడిని గుర్తించి అక్కడ విధుల్లో ఉన్న ట్రాఫిక్ ఎస్ఐ సుబ్బారావుకు విషయం చెప్పగా.. ఆయన అక్కడికి చేరుకొని.. పక్కన ఉన్న రెయిలింగ్ వద్ద కూర్చోబెట్టారు. ఆ తర్వాత పాస్టర్‌ను ఎస్ఐ నెమ్మదిగా నడిపించుకుంటూ వచ్చారు.బుల్లెట్‌ను ఆటోడ్రైవర్లు తోసుకుంటూ రింగ్ వద్ద ఉన్న ట్రాఫిక్ బూత్ దగ్గరకు తీసుకోవచ్చి.. ముఖం కడుక్కోవడానికి ఆయనకు ట్రాఫిక్ ఎస్ఐ నీళ్లు ఇవ్వగా.. ఆ తర్వాత బూత్ ఎదురుగా ఉన్న గడ్డిలో రాత్రి 8.20 గంటల వరకు పాస్టర్ నిద్రపోయాడు. ఆ తర్వాత మద్యం మత్తులో వాహనం నడపడం నేరమని ఎస్ఐ కౌన్సెలింగ్ ఇవ్వగా.. తర్వాత ఇన్నోటెల్ హోటల్ పక్కన ఉన్న టీస్టాల్ వద్దకు తీసుకెళ్లి టీ తాగించారు. టీ తాగిన తర్వాత ప్రవీణ్ బుల్లెట్‌పై ఏలూరు వైపు బయల్దేరి వెళ్ళగా.. ట్రాఫిక్ ఎస్ఐ వద్దని వారించినా ఆయన ఆగలేదు.అతను ట్రాఫిక్ ఎస్ఐతో కలిసి టీ తాగడానికి వెళ్లడం, తిరిగి ట్రాఫిక్ బూత్ వద్దకు వచ్చిన దృశ్యాలు ఇన్నోటెల్ హోటల్ సీసీ కెమెరాల్లో రికార్డు కాగా వాటిని కూడా స్వాధీనం చేసుకున్నారు. ఇక ఆ తర్వాత టోల్‌గేట్లు దాటుకుని ఏలూరు చేరుకున్నాక అక్కడ టానిక్ వైన్స్‌లో మద్యం కొని, రూ.350 ఫోన్‌పే చేసినట్టు గుర్తించారు. అక్కడి వీడియోలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇక ప్రయాణానికి పక్కా ఏర్పాట్లతోనే అతను బయల్దేరాడు. తలకు జావా కంపెనీ హెల్మెట్, కాళ్లకు తెలుపు రంగు బూట్లు, బుల్లెట్‌కు వెనుక ఒక బ్యాగ్ పెట్టుకుని బయల్దేరాడు.విజయవాడ వచ్చే వరకు చాలా చోట్ల ఆగినా సరే హెల్మెట్ తీయలేదు. రామవరప్పాడు రింగ్ సమీపంలో పడిన సమయంలో.. అతను ఎవరు అనేది ట్రాఫిక్ పోలీసులకు తెలియదు. బుల్లెట్ హెడ్‌లైట్ పగిలిపోయి వైరుతో వేలాడుతూ ఉండడం, సేఫ్టీ రాడ్లు వంగిపోవడం, చేతులకు కొట్టుపోయినట్టుగా గాయాలు ఉండటం, హెల్మెట్‌కు సొట్ట పడటంతో వీడియోలు, ఫొటోలు తీసారు. హెల్మెట్ అవగాహన కోసమే తాను ఫోటోలు తీసాను అని ఎస్సై వివరించారు.



సీసీ కెమెరాలు చూపించిన సమయాలు ఒకసారి చూస్తే..

24వ తేదీ సాయంత్రం 4.45 గంటలకు ప్రవీణ్ గొల్లపూడిలో పెట్రోలు బంక్‌కు చేరుకున్నారు.

5.13 గంటలకు మహానాడు కూడలిలో జాతీయ రహదారిపై సీసీ కెమెరాలో కనిపించారు.

5.30 గంటలకు పోలీసులు రామవరప్పాడు రింగ్ వద్ద ట్రాఫిక్ బూత్ వద్దకు తీసుకొచ్చారు.

5.30- 8.20 గంటల వరకు బూత్ ఎదురుగా గడ్డిలో నిద్రపోయారు.

రాత్రి 8.47 గంటలకు రామవరప్పాడు రింగ్ నుంచి ఏలూరు వైపు వెళ్లారు.

## సొంత టీమ్ ఏర్పాటు చేసే పనిలో లోకేష్



**గుంటూరు, ఏప్రిల్ 4, పెన్ పవర్:** టీడీపీ అధినేత, చంద్రబాబు నాయుడు త్వరలో 75 ఏళ్లు పూర్తి చేసుకుంటున్నారు. వచ్చే ఎన్నికల నాటికి ఆయన వయసు?80 ఏళ్లకు దగ్గర పడుతాయి. 2029 ఎన్నికల్లో ఆయన పోటీ చేస్తారో లేదో తెలియదు. శరీరం సహకరిస్తే పోటీ చేసే ఛాన్స్ లేకపోలేదు. చంద్రబాబు వయసు దృష్ట్యా?తెలుగుదేశం పార్టీ బలోపేతంపై నారా లోకేశ్ ఫోకస్ చేశారు. వచ్చే ఎన్నికల నాటికి పార్టీ మొత్తం లోకేశ్ చేతుల్లోకి వెళ్లిపోతోంది. ఇప్పటికే తెరవెనుక పార్టీకి అన్నీ తానై వ్యవహరిస్తున్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల ఎంపిక? ఆ తర్వాత కేబినెట్ కూర్పులోనూ లోకేశ్ ముద్ర స్పష్టంగా కనిపించింది. ఆ తర్వాత ఎమ్మెల్సీల ఎన్నిక?నామినేటేడ్ పోస్టుల భర్తీలోనూ లోకేశ్ చెప్పిన వారికి పదవులు వరించినట్లు పార్టీలో చర్చ నడుస్తోంది. అటు ప్రభుత్వంలో?ఇటు పార్టీలో లోకేశ్ చెప్పిందే సాగుతోంది. ప్రస్తుతం పార్టీలో లోకేశ్ కు ఎదురు చెప్పే నేతలే లేరు.2029 ఎన్నికల నాటికి పార్టీలోని పలువురు సీనియర్లకు ఉద్వాసన పలకాలని లోకేశ్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. సుదీర్ఘకాలం పార్టీలో ఉండి?అనేక పదవులు అనుభవించిన నేతలను పక్కన పెట్టాలని ఓ అంచనా వచ్చినట్లు పార్టీ వర్గాలు కోడై కూస్తున్నాయి. 2029 అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో వీలయినంత ఎక్కువ మంది యువకులకు టికెట్లు ఇచ్చేందుకు మంత్రి లోకేశ్ మ్యాప్ సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే జిల్లాల వారీగా నేతలను ఎంపిక చేసుకున్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పలువురు కొత్త ముఖాలకు చోటు కల్పించి?తన మార్క్ ను చూపించుకున్నారు. 2029 ఎన్నికల నాటికి పూర్తి తన ప్రభావం ఉండేలా?ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకుంటున్నారు మంత్రి లోకేశ్. గత ఎన్నికల్లో అనేక మంది యువతకు టికెట్లు ఇచ్చారు. అందులో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు. కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం ఎంపీ హరీశ్ మాథుర్, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, బీవీ జయనాగేశ్వర్ రెడ్డి, భూమా అఖిలప్రియ, పుత్తా చైతన్య రెడ్డి, టీడీపీ ఐటీ సెల్ ఇన్ చార్జ్, అయ్యన్నపాత్రుడు తనయుడు విజయ్ పాత్రుడు ఇలా చెప్పుకుంటూ పోతే చాలా మంది నేతలు ఉన్నారు.మంత్రి అచ్చెన్నాయుడు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు. మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, దేవినేని ఉమా లాంటి వారికి?2029లో టికెట్లు ఇచ్చే ఛాన్స్ లేదని సమాచారం. మాజీ మంత్రి యనమలకు?ఆయన కూతురు, అల్లుడి చేసిన ఘనకార్యాలతో చెక్ పెట్టేశారు. దానికి తోడు ఆయన లేఖ రాసి సెల్ఫ్ గోల్ వేసుకున్నారు. ఇదే సమయంలో వయసు మీద పడిన నేతలతో పాటు వరుసగా పదవులు అనుభవించిన నేతలను లోకేశ్ గుర్తించినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా సీనియర్ నేతలను?వచ్చే ఎన్నికల్లో దూరం పెట్టాలని నిర్ణయించినట్లు సమాచారం. పార్టీలో వరుసగా మూడుసార్లు పదవులు అనుభవించిన వారికి?2029 ఎన్నికల్లో టికెట్లు దక్కకపోవచ్చని పార్టీ వర్గాలు చెబుతున్నారు. సీనియర్ నేతల అవినీతి, అక్రమాలపై నివేదికను తెప్పించుకున్నారట లోకేశ్. సుదీర్ఘ కాలంగా పాటు పార్టీలో ఉన్న వారి స్థానంలో కొత్త నేతలు, యువకులకు టికెట్లు ఇవ్వాలని నారా లోకేశ్ ఓ అంచనా వచ్చేసినట్లు తెలుస్తోంది.

## పార్టీకి తలనొప్పిగా మారిన కొలికపూడి

**విజయవాడ, ఏప్రిల్ 4, పెన్ పవర్: :** టీవీ డిబేట్లు చూసి ఎమ్మెల్యే టికెట్లు ఇస్తే ఇలాగే ఉంటుంది. టీవీల్లో ఊకదంపుడు ప్రసంగాలు, సవాళ్లు చూసి ఇంతకంటే పోటుగాడు దొరకడు అనుకోని కొలికిపూడి శ్రీనివాసరావుకి కృష్ణాజిల్లా తిరువూరు టికెట్ ఇచ్చి గెలిపించుకున్నారు చంద్రబాబు. అదే కొలికపూడి తిరువూరులో అందరినీ కెలికి కెలికి వదిలి పెడుతున్నాడు. కూటమి గెలిచిన 164 నియోజకవర్గాల్లో ఎక్కడ ఇలాంటి తలకుమాసిన వ్యవహారాలు చంద్రబాబుకు ఎదురు కాలేదు. ఒక్క తిరువూరు పేరు చెప్తే మాత్రం పార్టీలో అందరూ అమృతాంజనం బాటిల్స్ అందుకుంటున్నారు. అలా చెలరేగిపోయి సీఎం దగ్గర్నుంచి అందరికీ తలనొప్పిగా మారిపోయాడు తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు.చెప్పింది చేయకపోతే?. రాజీనామా చేసి పారేస్తా ఏదో ఒకటి తేల్చుకొని చెప్పండి అంటూ 40 ఇయర్స్ చంద్రబాబుకే డెడ్ లైన్ ఇచ్చిన ఏకైక ఎమ్మెల్యే కొలిక పూడి. చివరికి విసిగిపోయిఎన్టీఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ వ్యవహారంలో చంద్రబాబు సీరియస్ వార్నింగ్ ఇచ్చినట్టు తెలుస్తోంది ప్రతిసారి తిరువూరులో పార్టీకి సంబంధించి తలెత్తే వివాదానికి ఎమ్మెల్యే ప్రధాన కారణం కావడంతో సీఎం చంద్రబాబు తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్టు పార్టీ వర్గాల సమాచారం. ఇప్పటికే రెండు మూడుసార్లు ఎమ్మెల్యే తీరు మారుతుందని ఎదురుచూసినా ఎమ్మెల్యే తీరు మారకపోగా మరింత వివాదాస్పదంగా వ్యవహరించటంతో చంద్రబాబు సీరియస్ గా తీసుకున్నట్టు తెలుస్తోంది. దీంతో ఇకపై ఆయన విషయంలో వేచి చూసే ధోరణిలో ఉండకూడదనే నిర్ణయానికి అధిష్టానం వచ్చినట్టుగా పార్టీ వర్గాల మాట.తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ విషయంలో పార్టీ అధిష్టానం ఇక ఉపేక్షించకూడదని నిర్ణయానికి వచ్చినట్టుగా తెలుస్తోంది నియోజక వర్గం లో పార్టీ నేత మాజీ ఏఎంసీ చైర్మన్ రమేష్ రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేయకపోతే 48 గంటల్లోగా రాజీనామా చేస్తానని కొలికపూడి అల్టిమేటం జారీ చేయడం రాజకీయ చర్చకు దారితీసింది దీనితోపాటు కులానికి ఒక న్యాయం పార్టీ చేయటం ఏంటనీ బహిరంగంగానే కోలిక పూడి చేసిన విమర్శలు పార్టీ అధిష్టానానికి ఆగ్రహం తెప్పించాయి. పార్టీ అంతర్గత వ్యవహారాలను ఎమ్మెల్యే బహిరంగంగా మాట్లాడటం, పార్టీ అధిష్టానానికి డెడ్లైన్ పెట్టడం, పార్టీపై నేరుగా విమర్శలు చేయడం అధిష్టాన సీరియస్ గా తీసుకుంది.ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి కూడా కొలకపూడి శ్రీనివాస్ వల్ల పార్టీ క్యాడర్ ఇబ్బందులు పడటంతో పాటు పార్టీ నాయకత్వం కూడా పలు విధాలుగా ఇబ్బంది పడుతుందని విషయాన్ని చంద్రబాబు దృష్టికి పార్టీ నేతలు తీసుకెళ్లారు ఇప్పటికే పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎమ్మెల్యే వ్యవహరించిన తీరు ఆయన వల్ల జరిగిన వివాదాస్పద ఘటనలు పార్టీకి జరిగిన డ్యామేజ్ అన్ని అంశాల పైన పార్టీ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురాం ఎంపీ కేసినేని చిన్ని అబ్జర్వర్లతో కూడిన కమిటీ చంద్రబాబుకి పరిస్తితి వివరించింది. పార్టీని గెలిపించిన కార్యకర్తల మనోభావాలకు అనుకూలంగా పనిచేయాల్సి ఉందని సభ్యులతో సీఎం అన్నారు. పార్టీ క్యాడర్, కమిటీ సభ్యుల నుండి వచ్చిన ఫిర్యాదులు అన్నిటిని పరిశీలించి కొలికపూడి విషయంలో ఓ నిర్ణయం తీసుకునే ఆలోచనలో అధినేత చంద్రబాబు ఉన్నట్టుగా పార్టీ వర్గాలు చెబుతున్నాయి.తిరువూరు నియోజకవర్గానికి చెందిన నేతలు పెద్ద ఎత్తున రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావును కలిసి కోలికపూడి శ్రీనివాస్ వల్ల తాము నియోజకవర్గంలో పడుతున్న ఇబ్బందులను వివరించారు ఆయనకి ప్రత్యామ్నాయంగా నియోజకవర్గంలో ఇన్చార్జిని ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యే టిడిపి శ్రేణులను కేడర్ను పట్టించుకోవడంలేదని వైసిపి నాయకులతో కలిసి పని చేస్తున్నారని కులాల వారీగా క్యాడర్ను విభజించి తమ మధ్య వైషమ్యలు ల్యాలు సృష్టిస్తున్నారని కొలికపూడిపై ఫిర్యాదు చేశారు అధిష్టానం తరపున నియోజకవర్గంలో ఒక సమన్వయ కమిటీని కేడర్ కోసం ఏర్పాటు చేయటం పరిశీలించాలని రాష్ట్ర అధ్యక్షుడు పళ్ళ శ్రీనివాస్ ను కోరారు.

తన దృష్టికి వచ్చిన ఫిర్యాదులు తాను తెప్పించుకున్న నివేదిక అంశాలు అన్నిటిని చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి తదుపరి నిర్ణయం తీసుకుంటామని పల్లా పార్టీ క్యాడర్కు హామీ ఇచ్చారు దీంతో కొలుకుపూడి శ్రీనివాస్ కు గట్టి వార్నింగ్ ఇవ్వటానికి అధిష్టానం సిద్ధమవుతున్నట్టుగా పార్టీ వర్గాల నుంచి ప్రచారం జరుగుతుంది.లేదా కొలికపోటుకు ప్రత్యామ్నాయంగా ఏమన్నా తిరువూరులో పార్టీ క్యాడర్ కోసం చర్యలు చేపట్టే అవకాశాలు ఉంటాయా అనేది కూడా చర్చ జరుగుతుంది.

# విశ్వంభర లో నటుడు ప్రవీణ్ కల నెరవేరింది

తెలుగు సినిమా ఇండస్ట్రీ లో ఈ తరం నటులు, దర్శకులు, టెక్నిషియన్స్ లో చాలా శాతం మంది అభిమాన హీరో మెగాస్టార్ చిరంజీవి అనటం లో అతిశయెక్తి లేదు. దిల్ రాజు నిర్మించిన కొత్తబంగారులోకం చిత్రం నుండి కొత్త టాలెంట్ ఆర్టిస్ట్ గా ప్రవీణ్ తన నట జీవితాన్ని మెదలుపెట్టారు.. ఆ చిత్రం తరువాత చాలా చిత్రాల్లో గొదారి స్లాంగ్ తొ కామెడి చేసి తెలుగు ప్రేక్షకుల్ని అలరించాడు. దర్శకుడు మారుతి దర్శకత్వం లొ ప్రేమ కథా చిత్రమ్ లొ మరొక్క సారి ప్రేక్షకుల్ని తన నటనతొ తన టైమింగ్ కామెడి తొ నవ్వించాడు. అంతేకాదు దాదాపు ప్రతి చిత్రం విభిన్న పాత్రలు చేసి ప్రేక్షకుల్ని మెప్పించాడు. ప్రవీణ్ స్వతహాగా మెగాస్టార్ అభిమాని, కాని మెగాస్టార్ తో ఖైదీ నెంబర్ 150, వాల్తేరు వీరయ్య లో నటించిన ఆశించినంత స్కీన్ స్పేస్ రాలేదు.. ఎవరు ఊహించని విధంగా విశ్వంభర చిత్రం లో .. దాదాపు మెగాస్టార్ తొ ఎక్కువ స్కీన్ స్పేస్ పంచుకుని అవకాశం దక్కింది. దానికి ప్రవీణ్ ఆనందానికి అవధులు లేవు. అంతేకాదు మెగాస్టార్ తొ తన అభిమాన ముచ్చట్లు షాట్ గ్యాప్ లొ పంచుకున్నాడని ఆయనతొ యాక్ట్ చేయడం అంటే అది తన అదృష్టం గా భావిస్తున్నానని తెలిపాడు. కేవలం నటించే అవకాశమే కాదు ఆయనతొ కామెడి చేసే ఛాన్స్ వచ్చిందని రేపు ధియేటర్స్ ఆ కామెడి చూసి ప్రేక్షకులు నవ్వుకుంటారని తెలిపాడు.

# మరో రెండు మ్యాచ్‌లకు దూరం.. బుమ్రా ఐపీఎల్‌లో అడుగు పెట్టేది ఎప్పుడంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ లో ముంబై ఇండియన్స్ జట్టుకు స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా లేని లోటు స్పష్టంగా కనిపిస్తుంది. ఎప్పటిలాగే ఈ సీజన్ కూడా పేలవంగా ప్రారంభించింది. లీగ్ ప్రారంభంలో ఆడిన రెండు మ్యాచుల్లో ఓటమి పాలైంది. కోల్ కతాతో జరిగిన మూడో మ్యాచ్ లో గెలిచి ఆత్మవిశ్వాసంతో కనిపిస్తుంది. బుమ్రా ఉంటే ముంబై మరింత పటిష్టంగా మారడం ఖాయం. ముంబై ఫ్యాన్స్ కూడా ఈ స్టార్ బౌలర్ కోసం ఎదురు చూస్తున్నారు. బుమ్రాపై ఐపీఎల్ 2025 లో ఎప్పుడు బరిలోకి దిగుతాడో ఒక క్లారిటీ వచ్చేసింది.

బుమ్రా గాయం నుంచి కోలుకొని పూర్తి ఫిట్ నెస్ సాధించినట్టు స్పష్టమవుతోంది. రిపోర్ట్స్ ప్రకారం బుమ్రా గాయం నుంచి కోలుకున్నా అతని రాక కొంత ఆలస్యం కానుంది. ముంబై ఇండియన్స్ ఆడబోయే తదుపరి రెండు మ్యాచ్ లకు ఈ ఫాస్ట్ బౌలర్ దూరం కానున్నాడు. ఏప్రిల్ 4న లక్నో సూపర్ జయింట్స్ తో జరగబోయే మ్యాచ్ తో పాటు.. ఏప్రిల్ 7న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో ఆడబోయే మ్యాచ్ కు దూరంగా ఉండనున్నారు. ఏప్రిల్ 13 న ఢిల్లీ క్యాపిటల్స్ తో జరగబోయే మ్యాచ్ కు బుమ్రా అందుబాటులో ఉండనున్నాడు. జూన్ నెలలో ఇంగ్లాండ్ పర్యటనలో టీమిండియా 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఐపీఎల్ తర్వాత రెండు వారాల్లో ఇంగ్లాండ్ కు భారత్ పయనం కావాల్సి ఉంది. టెస్ట్ ఛాంపియన్స్ షిప్ లో కీలకంగా మారిన ఈ సిరీస్ లో బుమ్రా ఆడడం చాలా కీలకం. ఈ సుదీర్ఘ సిరీస్ కు బుమ్రా తాజాగా ఉండాలంటే అతనికి మరింత రెస్ట్ బీసీసీఐ భావిస్తోందట. పైగా ఈ సిరీస్ కు రోహిత్ స్థానంలో టెస్ట్ కెప్టెన్ గా బుమ్రాను ఎంపిక చేయడం దాదాపుగా ఖరారైంది. దీంతో బుమ్రాను బీసీసీఐ ఉన్నపళంగా ఐపీఎల్ ఆడించేందుకు రిస్క్ చేయడం లేదు. గతేడాది భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో బుమ్రా గాయపడ్డాడు. గాయం తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఆటకు దూరమై సర్జరీ చేయించుకుని రెస్ట్ తీసుకున్నాడు. గాయం కారణంగా ప్రతిష్టాత్మక ఛాంపియన్స్ ట్రోఫికీ కూడా బుమ్రా దూరమయ్యాడు. ప్రస్తుతం బెంగుళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్సీఏ) పర్యవేక్షణలో ఉన్నాడు. ఐపీఎల్ 2025 సీజన్ కు ముందు రూ.18 కోట్ల రూపాయలతో ఈ టీమిండియా పేసర్ ను ముంబై ఇండియన్స్ రిటైన్ చేసుకుంది. బుమ్రా లేకపోవడం ముంబైకి అతి పెద్ద మైనస్ కానుంది. బుమ్రా లేకపోయినా ట్రెంట్ బోల్ట్, దీపక్ చాహర్ లతో ముంబై పటిష్టంగానే కనిపిస్తుంది. ఇప్పటివరకు 133 మ్యాచ్ ల్లో 7.3 ఎకనామితో బుమ్రా 165 వికెట్లు పడగొట్టాడు. రెండు సార్లు 5 వికెట్లు ఘనత అందుకున్నాడు.

# యువ క్రికెటర్‌కు బంపర్ ఆఫర్.. ఐపీఎల్ వద్దనుకుంటే ఇంగ్లాండ్ కెప్టెన్‌ను చేశారు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ యువ బ్యాటర్ హ్యారీ బ్రూక్ ఐపీఎల్ నుంచి వైదొలుగుతున్నట్టు అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. 26 ఏళ్ల ఈ యువ క్రికెటర్ ఐపీఎల్ కంటే దేశానికే ఎక్కువగా ప్రాధాన్యమిచ్చాడు. ఇంగ్లాండ్ క్రికెట్ పైనే ఆడడంపై తాను దృష్టి పెట్టినట్టు ఖరాఖండిగా చెప్పేశాడు. దీంతో ఇప్పుడు బ్రూక్ కు ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు కొత్త కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించనుంది. ఇంగ్లాండ్ టీ20 క్రికెట్ జట్టుకు కెప్టెన్ గా బ్రూక్ ను నియమించనుంది. అధికారిక ప్రకటన రాకపోయినా బ్రూక్ ఇంగ్లాండ్ టీ20 కెప్టెన్ కావడం దాదాపుగా ఖరారైనట్టు సమాచారం. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 తర్వాత ఇంగ్లాండ్ వైట్ బాల్ కెప్టెన్ జోస్ బట్లర్ తన కెప్టెన్సీ పదవికి రాజీనామా చేశాడు. శుక్రవారం (ఫిబ్రవరి 28) బట్లర్ తన కెప్టెన్సీ నుంచి తప్పుకుంటున్నాడని అధికారికంగా ప్రకటించాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో వరుసగా పరాజయాలే ఇందుకు కారణమని తెలుస్తుంది. బట్లర్ టీ20, వన్డేల నుంచి నుంచి తప్పుకోవడంతో అతని స్థానంలో హ్యారీ బ్రూక్ ను టీ20 కెప్టెన్ గా ప్రకటించనున్నారు. ఇక వన్డేల్లో బెన్ స్టోక్స్ కు ఆ బాధ్యతలు అప్పజెప్పే అవకాశమున్నట్టు తెలుస్తుంది. స్టోక్స్ వన్డేల నుంచి రిటైర్మెంట్ ప్రకటించినా.. అతన్ని జట్టులోకి తీసుకురావాలను ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు భావిస్తోందట.

ప్రస్తుతం ఇంగ్లాండ్ టెస్ట్ జట్టుకు కెప్టెన్సీ చేస్తున్న స్టోక్స్.. కోచ్ బ్రెండన్ మెకల్లమ్ కోరిక మేరకు ఇంగ్లాండ్ తరఫున వన్డే క్రికెట్ ఆడటానికి స్టోక్స్ అంగీకరించినట్టు తెలుస్తుంది. స్టోక్స్ కు వన్డే కెప్టెన్సీ అప్పగించి బ్రూక్ కు వైస్ కెప్టెన్సీ అందించాలని ఈసీబీ భావిస్తున్నారు సమాచారం. ఒకవేళ %జుజదీ% స్టోక్స్‌ను తిరిగి జట్టులోకి తీసుకోకూడదని నిర్ణయించుకుంటే, వన్డే జట్టుకు కూడా బ్రూక్ నాయకత్వం వహించే అవకాశం ఉంది.

# ఒకే జట్టుకు ఆడుతూ 200 వికెట్లు.. కేకేఆర్ మిస్టరీ స్పిన్నర్ అరుదైన ఘనత!



**హైదరాబాద్ పెన్ పవర్:** కోల్‌కతా నైట్‌రైడర్స్ తరపున వెస్టిండీస్ మిస్టరీ స్పిన్నర్ సునీల్ నరైన్ బంధం విడదీయలేనిది. 14 సీజన్ లుగా కేకేఆర్ జట్టు తరపున ఆడుతూ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తూ వచ్చాడు. జట్టులో ఎవరు వచ్చి వెళ్లినా ఈ విండీస్ మిస్టరీ స్పిన్నర్ మాత్రం కామన్ గా ఉంటాడు. ప్రస్తుతం ఐపీఎల్ లో కోల్‌కతా తరపున తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్న నరైన్.. ఐపీఎల్ చరిత్రలో ఒక ఆల్ టైమ్ రికార్డ్ తన ఖాతాలో వేసుకున్నాడు. ఈడెన్ గార్డెన్ వేదికగా గురువారం (ఏప్రిల్ 3) సన్ రైజర్స్ హైదరాబాద్ తో జరిగిన మ్యాచ్ లో కామిందు మెండీస్ వికెట్ తీసుకోవడం ద్వారా ఈ విండీస్ స్పిన్నర్ కోల్‌కతా నైట్‌రైడర్స్ తరపున 200 వికెట్లు పూర్తి చేసుకున్నాడు. మెండీస్ వికెట్ తో ఐపీఎల్ లో ఒకే జట్టుకు ఆడుతూ 200 వికెట్లు తీసుకున్న బౌలర్ గా నరైన్ తొలి బౌలర్ గా చరిత్ర సృష్టించాడు. ముంబై ఇండియన్స్ తరపున లసిత్ మలింగ 195 వికెట్లతో ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. ఐపీఎల్ లో నరైన్ మొత్తం 182 వికెట్లు పడగొట్టాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో కోల్‌కతా నైట్‌రైడర్స్ తరపున ఆడుతూ 18 వికెట్లు తీసుకున్నాడు. 2012 ఐపీఎల్‌లో కేకేఆర్ తొలిసారి టైటిల్ గెలుచుకున్నప్పుడు నరైన్ 24 వికెట్లు పడగొట్టాడు. 2014లో కేకేఆర్ రెండవ ట్రోఫీ సాధించినప్పుడు 21 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఇక గత సీజన్ లో కోల్ కతా విజేతగా నిలిచినప్పుడు 17 వికెట్లు పడగొట్టాడు. ప్రపంచ క్రికెట్ లో ఓవరాల్ గా ఈ రికార్డ్ సమిత్ పటేల్ పేరిట ఉంది. ఈ ఇంగ్లాండ్ స్పిన్నర్ నాటింగ్‌హామ్‌షైర్ తరఫున 208 వికెట్లు తీసి టాప్ లో ఉన్నాడు. నరైన్ ఈ ఐపీఎల్ ముగిసేసరికి సమితి పటేల్ రికార్డ్ బ్రేక్ చేయడం ఖాయంగా కనిపిస్తుంది. కోల్‌కతా నైట్‌రైడర్స్ ఈ సీజన్ లో కనీసం 10 మ్యాచ్ లు ఆడుతుంది. ఈ 10 మ్యాచ్ ల్లో 9 వికెట్లు పడగొడితే ఒకే జట్టు తరపున టీ20 క్రికెట్ లో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్ గా చరిత్ర సృష్టిస్తాడు. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ సీజన్ లో నరైన్ ఇప్పటివరకు 3 మ్యాచ్ లు ఆడి 2 వికెట్లు తీసుకున్నాడు.



షీ అవార్డ్‌లో వరలక్ష్మి శరత్‌కుమార్ తెల్లటి డ్రెస్‌లో గ్లామరస్ లుక్‌లో నెయిల్స్



# సమస్య ఏదైనా తగ్గేదేలే అంటున్న హీరోయిన్లు

ఎలాంటి సమస్యనై నా, ఎన్ని ఇబ్బందులనైనా ధైర్యం, సంకల్పంతో ఎదుర్కోవచ్చని చాటి చెప్తున్నారు సౌత్ హీరోయిన్లు. కేవలం ఆన్ స్క్రీన్ పైనే కాదు, ఆఫ్ స్క్రీన్ లో కూడా తాము స్ట్రాంగే అని నిరూపిస్తున్నారు మన హీరోయిన్లు. వారిలో నభా నటేష్, రకుల్ ప్రీత్ సింగ్, సమంత, రష్మిక ఉన్నారు.ఒక ఆరు నెలల ముందు జిమ్ లో 80 కేజీలు బరువు లిఫ్ట్ చేస్తున్నప్పుడు అనుకోకుండా గాయపడింది రకుల్ ప్రీత్ సింగ్. చిన్న గాయమే కదా తగ్గిపోతుందనుకుని ముందు దాన్ని అశ్రద్ధ చేసిందట రకుల్. కానీ ఉండేకొద్దీ ఆ ప్రాబ్లమ్ చాలా పెద్దదైందని, దాని వల్ల ట్రీట్‌మెంట్ తీసుకోవాల్సి వచ్చిందని, ఆరు నెలలుగా ఈ సమస్యతో ఇబ్బంది పడుతున్నప్పటికీ ఇంకా పూర్తిగా కోలుకోలేదని చెప్తోంది. అయితే దాని తీవ్రత గతంలో కంటే ఇప్పుడు కాస్త తగ్గిందని, మెల్లిగా ఇప్పుడు తన పనులు తాను చేసుకోగలుగుతున్నానని, అన్నీ సిట్యుయేషన్స్ మనకు అనుకూలంగానే ఉండవని, కొన్నిసార్లు మన మైండ్, బాడీ మనకు ఏవో చెప్పడానికి ట్రై చేస్తాయని వాటిని వింటూ ఆ దారిలో నడవాలని ఏదీ అతిగా చేయకూడదని, అప్పుడే మంచి ఆరోగ్యం దక్కుతుందని రకుల్ ప్రీత్ సింగ్ తెలిపింది.నన్ను దోచుకుందువటే సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన నభా నటేష్ కొన్నాళ్ల కిందట యాక్సిడెంట్ కు గురై తీవ్రంగా గాయపడింది. దీంతో సినిమాలకు దూరమవాల్సి వచ్చింది నభా. ఇప్పుడు ఆ గాయం నుంచి కోలుకున్న నభా, మళ్లీ వరుస సినిమాలతో అలరించడానికి రెడీ అవుతోంది. రెస్ట్ తీసుకున్న టైమ్ లో సమయం విలువ తెలిసిందని, ఆ టైమ్ లో ఎన్నో విషయాలు నేర్చుకున్నానని నభా తెలిపింది.

ఇక సమంత మయోసైటిస్ సమస్యతో ఎంత ఇబ్బంది పడిందో అందరికీ తెలుసు. ఆ వ్యాధికి ట్రీట్‌మెంట్ తీసుకోవడానికే సమంత సినిమాల నుంచి గ్యాప్ కూడా తీసుకుంది. సిటాడెల్ సెట్స్ లో ఆ వ్యాధి వల్ల ఎన్నోసార్లు స్పృహ తప్పి పడిపోయిందట సమంత. ఎలాగైనా ఆ ప్రాజెక్టు పూర్తైతే చాలని ఎన్నో సార్లు అనుకున్నానని చెప్తున్న సమంత ఇప్పుడు ఆ సమస్య నుంచి పూర్తిగా కోలుకుని వరుస ప్రాజెక్టులతో బిజీ అవుతూ నిర్మాతగా కూడా కొత్త వ్యాపారాన్ని మొదలుపెట్టి సత్తా చాటాలని చూస్తుంది.

వీరంతా ఒకెత్తయితే రష్మిక మరింత స్పెషల్. కాలికి గాయమైనా కట్టు కట్టుకుని, నడవలేకపోయినా తన పని తాను చేసుకుంటూ వెళు ్లంది. నడవలేని సిట్యుయేషన్ లో ఉన్నా వీల్ ఛైర్ లో ఉండి కూడా సినిమా ప్రమోషన్స్ కు హాజరై అందరినీ ఆశ్చర్యపరించి. ఆ కాలి గాయం మరో 9 నెలల పాటూ అంతే ఉంటుందని, అందుకే అది తగ్గేవరకు వెయిట్ చేయకుండా కమిట్ అయిన వర్క్ ను పూర్తి చేస్తున్నానని రష్మిక అంటోంది. కాలు బాలేకపోయినా రష్మిక ప్రమోషన్స్ లో పాల్గొంటున్న తీరు అందరినీ ఇన్‌స్పైర్ చేస్తుందని రీసెంట్ గా సల్మాన్ ఖాన్ కూడా ఆమెను పొగిడిన సంగతి తెలిసిందే.



సొగసైన తెల్లని దుస్తులలో సంచనా నటరాజన్ గ్రేస్‌ఫుల్ లుక్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com